


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1






సంపుటి :14 సంచిక :06 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ :మహేష్ యాదవ్ 05-01-2026 పేజీలు :12 వెల :03/-


# ముగిసిన ఎమ్మెల్సీ నవీన్ రావు విచారణ

జనవరి 4: పల్లె వెలుగు




తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో భారత్ రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ నవీన్ రావు రెండోసారి విచారణ ముగిసింది. ఇవాళ(ఆదివారం) ఉదయం నుంచీ రాత్రి వరకూ విచారణ సాగింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) అధికారులు ఆయనను ప్రశ్నించారు. 2024 సెప్టెంబర్‌లో 3 గంటలపాటు విచారించిన అధికారులు.. నేడు ఉదయం నుంచీ ప్రశ్నల వర్షం కురిపించారు. దాదాపు ఎనిమిది గంటలపాటు ఏకధాటికి ప్రశ్నలు సంధించారు. ఫోన్ ట్యాపింగ్ సంబంధిత వ్యక్తులతో నవీన్ రావుకు ఉన్న పరిచయాలు, సంబంధాలపై ప్రధానంగా సిట్ అధికారులు ప్రశ్నలు వేశారు. విచారణ అనంతరం నవీన్ రావు మాట్లాడుతూ.. ః గత విచారణలో అడిగిన విషయాలే మళ్లీ ప్రస్తావించారు. విచారణకు అన్ని విధాలా సహకరించా. మళ్లీ రావాలని చెప్పలేదు, కానీ ఎప్పుడు పిలిచినా రావడానికి సిద్ధం. డివైస్‌లు ఉపయోగించి ఫోన్ ట్యాపింగ్ చేశానన్న ఆరోపణలు అవాస్తవంః అని చెప్పారు. ఇక, కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దీనిపై మాట్లాడుతూ, విచారణ చేస్తున్నారు. ఇది రాజకీయ కుట్రలో భాగం. ఒక్క సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి వేధిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, దాడి జరుగుతోందిః అని ఆరోపించారు.

# కుటుంబ సభ్యుడిని కోల్పోయిన బాధ కలిగింది: సీఎం చంద్రబాబు

హైదరాబాద్, జనవరి 04 పల్లె వెలుగు :




సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం టీడీపీ అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా (69) మృతితో ఒక కుటుంబ సభ్యుడిని కోల్పోయిన బాధ కలిగిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. పార్టీ ఆఫీస్‌కు ఎప్పుడు వెళ్లినా.. తనకు ఆయన స్వాగతం పలికేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ కోసమే ఆయన పని చేశారని వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లో పిన్నమనేని సాయిబాబా కుటుంబాన్ని సీఎం చంద్రబాబు పరామర్శించారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఆయన తన కుటుంబం కోసం కాకుండా పార్టీ కోసం పని చేసిన వ్యక్తి సాయిబాబా అని గుర్తు చేసుకున్నారు. సాయిబాబా కుటుంబానికి కొన్ని సమస్యలు ఉన్నాయని.. వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆ కుటుంబాన్ని నిలబెట్టే బాధ్యత.. పార్టీ అధినేతగా ఆ కుటుంబ పెద్దగా తాను తీసుకుంటానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సాయిబాబా కుటుంబానికి ఈ సందర్భంగా ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఏఐ చాట్‌బాట్‌లను అడగకూడని 6 విషయాలివే

హైదరాబాద్, జనవరి 04 పల్లె వెలుగు :




ఆధునిక ప్రపంచంలో ఏఐ చాట్‌బాట్‌లు మానవ జీవితాన్ని వేగవంతం చేశాయి. రాయడం, నేర్చుకోవడం, ఏదైనా విషయాలను వేగంగా వెతకడంలో ఎంతో సాయపడతాయి. అయితే.. ప్రతీ దానికీ వాటినే ఫాలో అవడం మంచిది కాదు. అలా.. ఏఐ చాట్‌బాట్‌ను ఎప్పుడూ అడగకూడని కొన్ని అంశాలపై ప్రత్యేక కథనం.. మీ కోసం. ఆధునిక ప్రపంచంలో ఏఐ చాట్‌బాట్‌ల వినియోగం బాగా పెరిగిపోయింది. టెక్నాలజీకి సంబంధించి ఏ విషయం కావాలన్నా వాటి ద్వారానే పొందుతున్నారు జనం. అయితే.. ఆ చాట్‌బాట్‌లనూ అడగకూడని అంశాలు కొన్ని ఉన్నాయి. వీటిని పొరపాటున కూడా జష్టజ్ఞ్‌ుా, +తీశీని, +వఎఱఅఱ, ఏ ఇతర ఏఐ చాట్‌బాట్‌లనూ అడగకూడదు. అవేంటంటే...మీ గోప్యత, భద్రత, మంచి నిర్ణయాలు తీసుకోవడం గురించి శ్రద్ధ వహిస్తూ.. ఏఐ చాట్‌బాట్‌లను అడగకూడని ఆ ఆరు విషయాలు ఏమిటంటే...

## 2. వ్యక్తిగత, ఆర్థిక సమాచారం

వ్యక్తిగత బ్యాంక్ వివరాలు, ఆధార్, పాన్ నంబర్లు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు, ఆఫీస్ డాక్యుమెంట్లు లేదా ఏదైనా ప్రైవేట్ ఫైల్‌ల వివరాలను చాట్‌బాట్‌లో ఎప్పుడూ టైప్ చేయరాదు. ఇలా వ్యక్తిగత వివరాలను పంచుకోవడం వల్ల గోప్యతా సంబంధిత అంశాలు బహిర్గతం కావడం, మోసానికి పాల్పడటం వంటి వాటికి దారితీస్తుంది. ప్రస్తుతం.. దేశంలో ఈ సమస్య రోజు రోజుకూ అధికమవుతోంది.

# ఎన్నికల హామీల అమలు జగన్ రెడ్డికి చెంపపెట్టు

జనవరి 04పల్లె వెలుగు :



'ఎన్నికలకు ముందు 'సిద్ధం' సభలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీఎంగా అన్ని పథకాలు అమలు చేయలేక పోయాను.. మరి చంద్రబాబు రూ.40 వేల కోట్లు సబ్సిడీ ఎలా ఇస్తారు.. అని ప్రశ్నించారు.. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో అన్ని హామీలు అమలు చేసి చూపించాం.. ఇది జగన్ రెడ్డికి చెంపపెట్టు' అని ఆమ దాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. అరసవల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూన రవికుమార్. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్. అరసవల్లి, జనవరి 4 'ఎన్నికలకు ముందు 'సిద్ధం' సభలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీఎంగా అన్ని పథకాలు అమలు చేయలేక పోయాను.. మరి చంద్రబాబు రూ.40 వేల కోట్లు సబ్సిడీ ఎలా ఇస్తారు.. అని ప్రశ్నించారు.. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో అన్ని హామీలు అమలు చేసి చూపించాం.. ఇది జగన్ రెడ్డికి చెంపపెట్టు' అని ఆమ దాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆది వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ' నేడు పింఛన్ల పంపిణీలో దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా నిలిచామన్నారు. మేం విద్యుత్ చార్జీలు పెంచేదిలేదని చెప్పిన విధంగానే ఆచరణలో పెట్టామన్నారు. యూనిట్‌పై 13 పైసలు తగ్గించామన్నారు. అదే వైసీపీ ప్రభు త్వ పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్తు చార్జీలను పెంచి, వినియోగదారుల నడ్డి విరిచిందని విమర్శించారు.

# 'ఉపాధి'కి కొత్త రూపు

- •ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు (ఫైల్)
- •నేడు జిల్లావ్యాప్తంగా గ్రామసభలు
- •వీబీజీ- రామ్ జీగా పథకం పేరు మార్పు
- •పనిదినాలు 100 నుంచి 125కు పెంపు
- •ప్రజలకు అవగాహన కల్పించనున్న అధికారులు

కోటబొమ్మాళి/ పల్లె వెలుగు జనవరి 4:



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రూపుమారుతోంది. కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' పేరుతో పథకం అమలుకు శ్రీకారం చుడుతోంది. జిల్లావ్యాప్తంగా సోమవారం గ్రామసభలు నిర్వహించనుంది. జిల్లాలోని 912 పంచాయతీల్లో 7లక్షల 20వేల మంది వేతనదారులు ఉన్నారు. వీరిలో 5 లక్షల 86వేల మంది ఉపాధి హామీ పనులకు వెళుతున్నారు. వీరిలో 5,73,744 మంది కొత్తగా ఉపాధి హామీలో ప్రవేశపెట్టిన ఈకేవీసీని పూర్తి చేసుకున్నారు. ఈ పథకాన్ని వీబీ జీ-రామ్ జీగా మార్చిన నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించాలని కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలిచ్చింది. ఈ పథకంలో మార్పులను అధికారులు వివరించనున్నారు. ఎంపీడీవోల ఆధ్వర్యంలో కార్యదర్శులు గ్రామసభలు నిర్వహిస్తారు. ప్రజలు, వేతనదారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. గ్రామసభల్లో ప్రధాన అంశాలను వివరిస్తారు.

# తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడలేకపోతున్నాం!

- •మాత్రం నెరవేరడం లేదు.
- •తల్లీబిడ్డల ప్రాణాలు కాపాడలేకపోతున్నాం!
- •తగ్గుముఖం పట్టినా..ఆగని పసికందుల మరణాలు
- •ఆందోళన రేకెత్తిస్తున్న మాతృ మరణాల రేటు




శ్రీకాకుళం, పల్లె వెలుగు జనవరి 4:

## సంపాదకీయం

### వస్త్రధారణ స్వేచ్ఛే.. మహిళా సాధికారతా?




పల్లె వెలుగు

నిండు సభలో ఒక మహిళ చీర లాగినందుకు మహాభారత సంగ్రామం జరిగింది. అది ద్వాపర యుగం. మహిళలు జన సమూహంలోకి వెళ్లినప్పుడు చీర కట్టుకుంటే మంచిది అన్నందుకు మాటల యుద్ధం జరుగుతోంది. మన దేశంలో వైద్య వృత్తిలో ఉన్న వారికి భారతీయ వైద్య మండలి డ్రెస్ కోడ్ నిర్ణయించింది. పురుషులైతే జీన్స్ ప్యాంట్, టీ షర్టులు వంటి ఫ్యాషనబుల్ దుస్తులు ధరించకూడదు. గోళ్లు పెంచుకొని నెయిల్ పాలిష్ వేసుకోకూడదన్న నిబంధనలూ ఉన్నాయి.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
సోమవారం 05-01-2026

## కర్నూలు రిలయన్స్ కంపెనీలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు

**-7న ప్రత్యేక జాబ్ మేళా.. జిల్లా ఉపాధి అధికారిణి పి. దీప్తి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలులోని రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ (=వశ్రీఖుఅఎవ జశీఅంబఎవతీ ూతీశీసబష్ౌం ్్ౕం) కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఈనెల 7వ తేదీన మహిళా అభ్యర్థుల కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి పి. దీప్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

**జాబ్ మేళా వివరాలు:**

తేదీ: 07-01-2025 (మంగళవారం) అర్హతలు: డిప్లొమా లేదా బీటెక్ (మెకానికల్, ఎలక్ట్రికల్ మరియు ఫుడ్ టెక్నాలజీ) పూర్తి చేసిన మహిళలు అర్హులు. వయస్సు: 18 నుండి 30 ఏళ్ల మధ్య ఉండాలి. అనుభవం: సంబంధిత రంగంలో 2 నుండి 5 ఏళ్ల అనుభవం కలిగి ఉండాలి. వేదిక: నందనం డిగ్రీ కళాశాల, 2వ అంతస్తు, ఎలైట్ హోటల్ పైన, అబ్దుల్ ఖాన్ ఎస్టేట్, కర్నూలు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ: ఈ ఉద్యోగాలకు ఆసక్తి గల అభ్యర్థులు ప్రకటనలో అందించిన ఞ= కోడ్ ద్వారా తమ పేర్లను ముందుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఎంపికైన వారు కర్నూలులోని రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ యూనిట్‌లో పనిచేయవలసి ఉంటుంది. మరిన్ని వివరాలకు కర్నూలులోని జిల్లా ఉపాధి కార్యాలయాన్ని సంప్రదించాలని అభ్యర్థులకు సూచించారు. నిరుద్యోగ యువతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆంధ్రప్రదేశ్ కమ్మ సంక్షమాభివృద్ధి చైర్మన్ ను కలిసిన కేసి డీసీ చైర్మన్ బొబ్బూరి చిన్న వెంకటస్వామి

దొర్నిపాడు జనవరి 4 పల్లె వెలుగు న్యూస్



ఆళ్లగడ్డ నియోజకవర్గందొర్నిపాడు మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు, కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ బబ్బూరి చిన్నవెంకటస్వామి ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ కమ్మ సంక్షమాభివృద్ధి చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసి అహోబిలం నవ నరసింహ స్వామి మెమొంటోనుఅందజేసినట్లు ఆయన తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుంటూరు సమీపంలో గల ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరిగే ప్రమాణస్వీకారంలో పాల్గొని చైర్మన్ నాదెండ్ల బ్రహ్మంఅదే విధంగా డైరెక్టర్లకుకృతజ్ఞతలు, అభినందనలుతెలియ చేశామన్నారు, తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలు, ఆయన పడ్డ కష్టానికి ఫలితంగా పదవి వరించిందిఅన్నారు, అందుకు కమ్మ సామాజిక వర్గం తరపున అభినందనలు తెలుపుతున్నామన్నారు, నవ నరసింహ స్వాముల ఆశీర్వాదం దయ కలిగి అంచెలంచెలుగా ఎదగాలని కోరుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో అమ్మి రెడ్డి నగర్ టిడిపి నాయకుడు చక్రవర్తి నాయుడు,భాగ్యనగరం టిడిపి నాయకుడు రమేష్ నాయుడు మరో 20 మంది కమ్మ సోదరులు కలిశారు.

## గుడిలో దొంగలించారు దొరికిపోయారు.

**రూ.14.76 లక్షల విలువైన వెండి స్వాధీనం.**



పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

చాగలమర్రి మండలం మద్దూరు శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో జరిగిన వెండి చోరీ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు డీఎస్పీ ప్రమోద్ తెలిపారు. ఈ కేసులో ఆలయ అర్చకుడు కిషోర్ శర్మ, ఆలయ మాజీ ఈఓ వెంకట నర్సయ్య, దూదేకుల పెద్ద ఉశేనయ్యలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.(ఆలయంలో వెండి ఆభరణాలు మాయమైనట్లు ఫిర్యాదు అందడంతో ప్రత్యేక పోలీస్ బృందాలు దర్యాప్తు చేపట్టాయి. సీసీటీవీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, విచారణలో లభించిన సమాచారం మేరకు నిందితుల పాత్రను గుర్తించి అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుల నుంచి రూ.14 లక్షల 76 వేల విలువైన వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఆలయాల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ ప్రమోద్ హెచ్చరించారు.

# పథకాల ఆవశ్యకతను ప్రజలకు వివరించండి





**-సామాజిక మాధ్యమాల ప్రభావకులతో కమిషనర్ పి.విశ్వనాథ్**

**-ఎల్ఆర్‌యస్, బిపియస్, ఎస్ఐఆర్‌లలపై అవగాహన**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలో అనధికార నిర్మాణాలను క్రమబద్ధీకరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్‌యస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బిపియస్) పథకాల ఆవశ్యకతను సామాజిక మాధ్యమాల ద్వారా స్పష్టంగా ప్రజలకు వివరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సామాజిక మాధ్యమాల ప్రభావకులకు సూచించారు. ఆదివారం నగరంలోని సామాజిక మాధ్యమాల ప్రభావకులకు నగరపాలక కార్యాలయంలో ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలతో పాటు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐర్ ఉ సర్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఆధునిక సమాచార వ్యవస్థలో సమాజాన్ని వేగంగా అనుసంధానించే వేదికగా సామాజిక మాధ్యమాలు శక్తివంతంగా మారాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి స్పష్టత తీసుకురావచ్చని తెలిపారు. ఎల్ఆర్‌యస్ ద్వారా అనధికార లేఔట్లను, బిపియస్ ద్వారా అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిర్ణీత గడువు లోపు దరఖాస్తులు చేసుకుంటే జరిమానా తక్కువగా ఉంటుందని, గడువు దాటితే ఆర్థిక భారం పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడంలో సామాజిక మాధ్యమాల ప్రభావకులు కీలక పాత్ర పోషించాలని కోరారు. అలాగే ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐర్ ఉ సర్) ద్వారా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, లోపాల్లేని విధంగా రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. కర్నూలు నియోజకవర్గ పరిధిలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, 2002 సంవత్సరంలో నిర్వహించిన ఇంటెన్సివ్ రివిజన్ నాటి ఓటర్ల జాబితాను, ప్రస్తుతం ఉన్న 2025 ముసాయిదా ఓటర్ల జాబితాతో సరిపోల్చే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.బిఎల్వోలు ఐడి కార్డులతోనే ఓటర్ల వద్దకు వస్తారని, ఎలాంటి ఓటిపిలు అడగరని స్పష్టం చేశారు. ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలను నగర ప్రజలు సత్వరమే ఉపయోగించుకునేలా, అలాగే ఎస్ఐర్ ప్రక్రియలో బిఎల్వోలు ఓటర్ల వద్దకు వచ్చినప్పుడు సహకరించి అవసరమైన వివరాలు అందించేలా సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కమిషనర్ ప్రభావకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, ప్లానింగ్ కార్యదర్శి అనంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ః డయల్ యువర్ సీఎండీః విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో.



ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఞూఞూణజూ) వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం (జనవరి 5న) ఃడయల్ యువర్ సీఎండీః కార్యక్రమం నిర్వహించనున్నారు. సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) శివశంకర్ లోతేటి ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్య వివరాలు: సమయం: ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు. సంప్రదించాల్సిన నంబరు: 8977716661 అర్హత: తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చు. సూచన: ఫిర్యాదు చేసే సమయంలో వినియోగదారులు తమ విద్యుత్ సర్వీసు నంబరును సిద్ధంగా ఉంచుకోవాలి. జిల్లా స్థాయిలో ఃడయల్ యువర్ ఎస్ఈః కార్పొరేట్ కార్యాలయంలో జరిగే కార్యక్రమంతో పాటు, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 8:30 నుండి 9:30 గంటల వరకు ఃడయల్ యువర్ ఎస్ఈః (ాబజూవతీఅత్వఅఽఅఅస్త్ర జుఅస్త్రఅవవతీ) కార్యక్రమం జరుగుతుందని సీఎండీ తెలిపారు.జిల్లాల వారీగా...

# తోక జాడిస్తే కఠిన చర్యలు: రౌడీ షీటర్లకు ? పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్





**-నేర ప్రవృత్తి వీడాల్సిందే.. లేదంటే జైలు ఊచలే!**

**-జిల్లా వ్యాప్తంగా రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసులు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో నేరగాళ్ల ఆటలు సాగనిచ్చేది లేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉక్కుపాదంతో అణచివేస్తామని పోలీసులు ఘాటుగా హెచ్చరించారు. కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాలతో జిల్లావ్యాప్తంగా ఆదివారం పోలీసు అధికారులు ఉరుము పుట్టించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులను పిలిపించి ఃస్ట్రాంగ్ః కౌన్సిలింగ్ నిర్వహించారు.

**-పోలీసుల హెచ్చరికలోని ముఖ్యాంశాలు:**

నేరాలకు స్వస్తి పలకాలి: పాత పద్ధతులు మార్చుకోకుండా నేర ప్రవృత్తిని కొనసాగిస్తే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. చట్టం తన పని తాను చేస్తుంది: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా బేడీలు పడటం ఖాయమని స్పష్టం చేశారు. నిరంతర నిఘా: రౌడీ షీటర్ల ప్రతి కదలికను డేగ కన్నుతో గమనిస్తున్నామని, సత్ప్రవర్తనతో బతకడం నేర్చుకోవాలని, లేదంటే కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. శాంతియుత కర్నూలు జిల్లాలో అరాచకాలకు తావులేదని, ఎవరైనా తోక జాడిస్తే అణచివేస్తామని పోలీసులు ఈ కౌన్సిలింగ్ ద్వారా స్పష్టమైన సంకేతాలు పంపారు.

సోమవారం 05-01-2026

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499



## ఈ నెల 5న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

-అర్జీలు లో నమోదు చేసుకోవచ్చు.

-సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100.

-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఈ నెల 5న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో ఎవవనిశీయిఎ.ఖజా.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## వైయస్ నగర్ సిఎస్ఐ హోప్ చర్చి నందు ప్రత్యేక ప్రార్థనలు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు గల సి ఎస్ ఐ హోప్ చర్చి నందు ఆదివారం నాడు జరగబోయే ప్రత్యేక ఆరాధనలో పాల్గొనడానికి విచ్చేసిన బిషప్ రెవ.డా. సంతోష్ ప్రసన్న రావు ని మార్యద పూర్వకంగా కలిసి వారిని ప్రత్యేకముగా 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ప్రత్యేకముగా ఆహ్వానించారు. మరియు సీనియర్ న్యాయవాది నందము బాబురావు మరియు సి ఎస్ ఐ హోప్ చర్చి ఫాథర్ వినయ్ కుమార్ బాబు మరియు సంఘస్తులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మైదానంలో క్రీడాకారులతో సరదాగా కలిసిపోయిన నంద్యాల ట్రాఫిక్ సిఐ చాంద్ బాషా





-ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవు.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల పట్టణం బొమ్మలసత్రం లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఆదివారం ఉదయం నంద్యాల నూతన ట్రాఫిక్ సిఐ చాంద్ బాషా వ్యాయామం చేసేందుకు వచ్చారు. అక్కడ ఆదుకోవడానికి వ్యాయామం చేయడానికి వచ్చిన యువకులతో సరదాగా మాట్లాడారు. యువకులందరు ఉదయం మైదానంలో వ్యాయామం చేయడం ఆటలు ఆడటం వల్ల ఫిట్ నెస్ ఉంటుందని, సూర్యోదయం సమయంలో సూర్య రశ్మి తగలడం ఆరోగ్యానికి చాలా మంచిదని తెలిపారు. అనంతరం యువకులకు హెల్మెట్ వాడటం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ బైక్ డ్రైవింగ్ కు సంబందించిన ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు. ముస్లిం యువకులతో ఉర్దూలో మాట్లాడుతూ అందరు చదుకోవాలని, మహిళలకు చదువులో ప్రోత్సహించి వారు ఉద్యోగం లో స్థిరపడ్డాకనే పెళ్లి చేయాలన్నారు. ఇండియన్ ముస్లిం అందరు దేశంలో ఉన్న ఇతర మతస్థులని వారి ఆచారాలను గౌరవించి కలిసి మెలిసి ఉంటూ దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షనిగా ఎరుకల రాజు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి కురు సంఘం ఆంధ్రప్రదేశ్ నూతన కమిటీని ఎన్నుకుంది. రాష్ట్ర అధ్యక్షనిగా ఎరుకల రాజు, ప్రధాన కార్యదర్శిగా దాసరి కుమార్ రాజు నియమితులయ్యారు. జాతీయ సలహాదారులుగా బుద్ధ ఆంజనేయులు, దేవరశెట్టి రమేషన్నలను ఎన్నుకున్నారు. ఆదివారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో సంఘం 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎరుకల గిరిజనుల ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ప్రధానంగా ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, నిరుద్యోగులకు భారీ సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని మరియు భూమి లేని కుటుంబాలకు భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఎంపీ బైరెడ్డి శబరి గారి జన్మదిన వేడుకలు



పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని స్థానిక జగజ్జనని నగర్ ఆరవ వార్డులో ఉన్న డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కార్యాలయం దగ్గర హ్యూమన్ రైట్స్ మహిళా అధ్యక్షరాలు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు శ్రీమతి వహీదా ఆధ్వర్యంలో, ఆమె సహకారంతో దివ్యాంగుల మధ్య కేకు కటింగ్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సేఫ్టీ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పర్లా దస్తగిరి హాజరయ్యారు. అనంతరం నరహరి విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కి దివ్యాంగులు సహాయం చేయడం అంటే చాలా ఇష్టమని, దివ్యాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షమ పథకాలను దివ్యాంగులకు అందేలా చూస్తామని, ఎంపీ బైరెడ్డి శబరి సహకారంతో దివ్యాంగులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పర్లా దస్తగిరి మాట్లాడుతూ ఎంపీ బైరెడ్డి శబరి కేంద్రం నుండి రాష్ట్రానికి ఎక్కువ శాతం నిధులు వచ్చేలా కృషిచేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. టిడిపి మహిళా నాయకురాలు వహీదా మేడం మాట్లాడుతూ దివ్యాంగులకు ఎంపీ బైరెడ్డి శబరి ఎంపీ నిధుల నుండి బ్యాటరీట్రై సైకిల్స్, వయోవృద్ధులకు వీల్ చైర్స్ వాకర్సు, దివ్యాంగుల సంక్షమానికి కృషి చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం దివ్యాంగులకు రంజాన్ తోఫా తో పాటు, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ రోజున కూడా దివ్యాంగులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు దివ్యాంగులకు చేస్తానని అన్నారు. అనంతరం 50 మంది నిరుపేద దివ్యాంగులకు నిత్యవసర సరుకులతో పాటు అన్నవితరణ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, డిజేబుల్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి జహీరుద్దీన్, సభ్యులు బాల తిమ్మయ్య, అబ్దుల్ హమీద్, వినోద్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

కేసి కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ రామలింగారెడ్డి



మహానంది, పల్లె వెలుగు

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని నంద్యాల కేసి కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానందిలోని ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ లో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉత్తమ కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు. మహానంది మండలంలో తెలుగుదేశం పార్టీ పటిష్ఠతకు కృషి చేసిన 16మంది కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్తల షీల్డను అందజేసి ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంగా పనిచేస్తూ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, గంగవరపు శశికళ కొండారెడ్డి, భాష్యం రాముడు గౌడ్, ఉల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
సోమవారం 05-01-2026

## మిత్రులంటే వీరే.. సేవలోనూ సాటిలేని 1985-86 బ్యాచ్

-పాత కార్యవర్గానికే మళ్ళీ పట్టం.. పదేళ్ల నిస్వార్థ సేవకు మిత్రుల జేజేలు!



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జ్ఞాపకాలు మాత్రమే కాదు.. బాధ్యతలను పంచుకోవడంలోనూ తాము ఎప్పటికీ ఒకటేనని 1985-86 బ్యాచ్ అసోసియేషన్ సభ్యులు మరోసారి నిరూపించారు. దశాబ్ద కాలంగా అసోసియేషన్ పురోభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన పాత కార్యవర్గ సభ్యులనే తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ సభ్యులందరూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

**వందల మనసులు.. వేల వందనాలు!**

గత పది సంవత్సరాలుగా తమ వ్యక్తిగత పనులను పక్కన పెట్టి, అసోసియేషన్ కోసం నిస్వార్థంగా సమయాన్ని కేటాయించిన వేణు, కన్నయ్య, కల్యాణ్, లచ్చి మరియు ఇతర సభ్యుల సేవా దృక్పథం పట్ల సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కేవలం స్నేహమే కాకుండా, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలతో బ్యాచ్‌కు ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన వీరి నాయకత్వంపై అపారమైన నమ్మకాన్ని కనబరిచారు.

**మరింత ఉత్సాహంగా ముందడుగు..**

తిరిగి బాధ్యతలు చేపట్టిన నూతన కార్యవర్గానికి మిత్రులందరూ ःఆల్ ది బెస్ట్ः చెబుతూ వందనాలు అర్పించారు. రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో అసోసియేషన్ కీర్తి ప్రతిష్టలను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ఈ మిత్రుల కలయిక కేవలం ఒక సంఘం కాదని, అది ఒక బలమైన కుటుంబమని ఈ ఎన్నిక మరోసారి చాటిచెప్పింది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో వెండి చోరీ కేసులో ముగ్గురు అరెస్టు..



-రూ.15 లక్షల విలువైన వెండి వస్తువులు స్వాధీనం..

:జిల్లా ఎస్పీ సునీల్ శరన్

ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి4 పల్లె వెలుగు

ఆళ్లగడ్డ నియోజకవర్గం చాగలమర్రి మండలం మద్దూరు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వెండి చోరీ కేసులో ముగ్గురు నిందితులను ఆదివారం అరెస్టు చేసి రూ.14.76 లక్షల విలువైన వెండిని స్వాదీనం చేసుకున్నట్లు నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ తెలిపారు. నేడు నిందితులను మీడియా ముందు హాజరు పరిచారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలయ అర్చకుడు కిషోర్ శర్మ, మాజీ ఈ.వో భాగవతం వెంకట నరసయ్య,దూదేకుల పెద్ద హుస్సేనయ్య అనే వ్యక్తం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అర్చకుడు కిషోర్ శర్మ స్వామివారి నిజమైన ఆభరణాలను చోరీ చేసి విక్రయించి వాటి స్థానంలో గిల్టు నగలను ఉంచినట్లు వైకుంఠ ఏకాదశి రోజున బయటపడడంతో ప్రస్తుత ఈవో పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కేవలం వారం రోజుల లోపే కేసును చేదించి స్వామి వారి వెండిని రికవరీ చేసేందుకు కృషి చేసిన ఆళ్లగడ్డ డీఎస్పీ కె. ప్రమోద్ రూరల్ సీఐ బి.వి. రమణ. చాగలమర్రి ఎస్సై సురేష్ లను ఎస్పీ అభినందించారు. నిందితులను జ్యూడిషల్ రిమాండ్కు పంపుతున్నట్లు ఎస్పీ సునీల్ శరన్ తెలిపారు.

# నిరంతర ప్రజా సేవకురాలు, డైనమిక్ లీడర్ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

-వేడుకగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు సంబరాలు.

-టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లా ప్రజల గొంతుకై, భారత పార్లమెంట్ లో జిల్లా ప్రజల సమస్యలు ప్రస్థావిస్తూ, జిల్లా అభివృద్ధిలో కీలక భాగస్వామికగా మారి, ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా నాయకురాలుగా, డైనమిక్ లీడర్గా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిలిచారని, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి మెగా రక్తదాన శిబిరంను, భారీ కేక్ కట్ చేసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి, టీడీపీ బి సి సెల్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, శ్రీశైల దేవస్థానం పాలక మండలి డైరెక్టర్ జిల్లెల్ల శ్రీదేవి, జనసేన నంద్యాల పార్లమెంట్ నాయకులు భవనాసి వాసు, గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ద్వారం వీరారెడ్డి, బాలీశ్వరరెడ్డి, యాల్లూరు వెంకటరెడ్డి, మహానంది మండల టీడీపీ నాయకులు నన్నపనేని నాగేశ్వరావు (పెద్ద బాబు), పాణ్యం మండల టీడీపీ నాయకులు గోరుకల్లు ఎరుకలయ్య, శివారెడ్డి,, నంద్యాల నాయకులు కౌన్సిలర్లు తబరేస్, జహూన్ బీ, మాజీ కౌన్సిలర్లు మంచాల విజయభాస్కర్ రెడ్డి, మధుసాయి, గణపం పుల్లారెడ్డి, అజయ్, మనోజ్ రాయల్ తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సేవలు కొనియాడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే కోసీగి మండల గౌరవ అధ్యక్షులు సీనియర్ పాత్రికేయుడు గడ్డం ఈరన్న









-మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న ం తాలూకా కమిటీ..

కోసిగి, జనవరి - 04 (పల్లెవేలుగు):

మండల ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షలుగా వి. షబ్బీర్ ను తాలూకా కమిటీ సభ్యులు మరియు జిల్లా కమిటీ సభ్యులు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఏపీయూడబ్ల్యూజే విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షలు చాంద్ బాషా,సహాయ కార్యదర్శి హనుమేష్, తాలూకా అధ్యక్షలు జయరాజు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విలేకరుల సమస్యలపై చర్చించారు. అదేవిధంగా యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఐజేయు యూనియన్ కు అనుబంధ సంస్థగా ఉన్న ఏపీయూడబ్ల్యూజే రాష్ట్రంలో ఏ ఒక్క విలేకరులకు సమస్యలు వచ్చిన ముందుండి పరిష్కరిస్తుందన్నారు. గౌరవ అధ్యక్షలుగా గడ్డం ఈరన్న, ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రవీణ్, కోశాధికారిగా శ్రీరాములు, ఉపాధ్యక్షలుగా సతీష్, యూసుఫ్, మహమ్మద్, పీర్ బాబు, సహాయ కార్యదర్శులుగా లక్ష్మన్న, రంగస్వామి, ప్రభు, ఉమామహేశ్వరరావు, సభ్యులుగా ఈరన్న జీవన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా ప్రధాన కార్యదర్శి హుసేని, కోశాధికారి సాబువలి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ సేవా సమితి (మాన్సింగ్ తండా) సొసైటీ తరపున వృద్ధులకు ఉచితంగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం

బక్క హేమల తండా,జనవరి - 04 (పల్లె వెలుగు):







బక్క హేమల తండా గ్రామపంచాయతీలో ఈరోజు దాదాపు 50 దుప్పట్లను హేమ్లా తండా మరియు బద్య తండాలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమానికి శ్రీ ఆంజనేయ సేవా సమితి సభ్యులు అధ్యక్షుడు బాలు నాయక్ మరియు ఉపాధ్యక్షుడు నాగు నాయక్ మరియు మాన్సింగ్ తండా సొసైటీ సభ్యులు అందరూ కలిసి దుప్పట్లు పంచడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ నాయక్ గారు మరియు ఉప సర్పంచ్ సురేందర్ నాయక్ గారు, ఏడో వార్డు సభ్యులు జలంధర్ నాయక్ గారు పాల్గొనడం జరిగింది.

# చికిత్స పొందుతూ కోలుకోలేక రైతు మృతి

మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం నందిపల్లె గ్రామానికి చెందిన సొద్దల రాంపుల్లయ్య (44) అనే రైతు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారని మహానంది ఎస్ఐఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. రాంపుల్లయ్య 10 ఎకరాల్లో వరిపంటను పండిస్తున్నారని, గత మూడు సంవత్సరాలుగా వరిసాగులో నష్టాలు రావడంతో అప్పులు పెరిగిపోయాయన్నారు. అప్పులు తీర్చలేనన్న నిర్ణయంతో శనివారం ఉదయం ఇంట్లో గడ్డిమందును తాగి ఆత్మహత్యాయత్నం చేశారన్నారు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా అక్కడ కోలుకోలేక ఆదివారం మృతి చెందారని తెలిపారు. భార్య పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# అశ్వినీ ఆసుపత్రిలో :వైద్యః దారుణం: గర్భిణి మృతితో రణరంగమైన కర్నూలు






**-డెలివరీ కోసం వస్తే డెత్ బెడ్ ఎక్కించారు: బాధితుల ఆక్రందన**

**-సకాలంలో ఆపరేషన్ చేయని నిర్లక్ష్యం.. హాస్పిటల్‌ను సీజ్ చేయాలని డిమాండ్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు నగరంలోని అశ్వినీ హాస్పిటల్ మరోసారి వివాదాలకు కేంద్రబిందువైంది. ప్రాణాలు పోయాల్సిన చోట వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఒక నిండు గర్భిణి ప్రాణం గాలిలో కలిసిపోయింది. మూడు రోజుల క్రితం ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరిన వెంకటేశ్వరి అనే మహిళ, చికిత్స పొందుతూ అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం నగరంలో తీవ్ర కలకలం రేపింది.

**నిర్లక్ష్యానికి పరాకాష్ట.. భర్త కన్నీటి పర్యంతం!**

తన భార్య మృతికి ఆసుపత్రి యాజమాన్యమే కారణమని మృతురాలి భర్త నాగేంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ౯నెలలు నిండినప్పటికీ వైద్యులు సకాలంలో స్పందించలేదు. సకాలంలో ఆపరేషన్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. పరిస్థితి చేయి దాటిన తర్వాత సిజేరియన్ చేయడం వల్లే నా భార్య మరణించింది అంటూ ఆయన కన్నీరుమున్నీరయ్యారు. మూడు రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉన్నా, సరైన వైద్యం అందించడంలో వైఫల్యం చెందారని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రణరంగంగా మారిన హాస్పిటల్ పరిసరాలు!**

వెంకటేశ్వరి మృతివార్త తెలియగానే ఆమె బంధువులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున అశ్వినీ హాస్పిటల్ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. ఆసుపత్రి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. నిండు ప్రాణాన్ని బలిగొన్న ఆసుపత్రిని వెంటనే సీజ్ చేయాలని, బాధ్యులైన వైద్యులపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల ఆందోళనతో ఆసుపత్రి పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి ఆసుపత్రులపై ప్రభుత్వం, ఆరోగ్య శాఖ కఠినంగా వ్యవహరించకపోతే మరిన్ని ప్రాణాలు బలికాక తప్పవని స్థానికులు మండిపడుతున్నారు.

# చికిత్స పొందుతూ కోలుకోలేక రైతు మృతి

మహానంది, పల్లె వెలుగు



మహానంది మండలం నందిపల్లె గ్రామానికి చెందిన సొద్దల రాంపుల్లయ్య (44) అనే రైతు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారని మహానంది ఎస్ఐఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. రాంపుల్లయ్య 10 ఎకరాల్లో వరిపంటను పండిస్తున్నారని, గత మూడు సంవత్సరాలుగా వరిసాగులో నష్టాలు రావడంతో అప్పులు పెరిగిపోయాయన్నారు. అప్పులు తీర్చలేనన్న నిర్ణయంతో శనివారం ఉదయం ఇంట్లో గడ్డిమందును తాగి ఆత్మహత్యాయత్నం చేశారన్నారు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా అక్కడ కోలుకోలేక ఆదివారం మృతి చెందారని తెలిపారు. భార్య పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# వడ్డెర ఓబన్న జయంతికి ప్రభుత్వ గుర్తింపు

**-జనవరి 11న అధికారికంగా వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు**

కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్:-



వడ్డెర జాతి ఆత్మగౌరవానికి, సామాజిక పోరాటాలకు చిరస్థాయిగా నిలిచే చారిత్రాత్మక నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. వడ్డెర జాతి మహానాయకుడు, సామాజిక సంస్కర్త వడ్డెర ఓబన్న జయంతిని జనవరి 11వ తేదీన ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు వడ్డే చక్రధర్ ఈరోజు కొలిమిగుండ్లకు విచ్చేసి కొలిమిగుండ్ల లో ఉన్నటువంటి వడ్డెర సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా వడ్డెర ఓబన్న జయంతిని నిర్వహిస్తుంది కావున కొలిమిండ్ల మండలం నుంచి వడ్డెర కులస్తులు నంద్యాలలో జరగబోయే వడ్డెర ఓబన్న జయంతి సమావేశానికి అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు సంఘాల స్థాయిలో పరిమితంగా జరుగుతున్న ఓబన్న జయంతి కార్యక్రమం, ఇకపై ప్రభుత్వ జయంతిగా గుర్తింపు పొందడం వడ్డెర జాతి దీర్ఘకాలిక పోరాటాలకు ఫలితంగా భావించబడుతోంది. ఈ నిర్ణయంతో వడ్డెర జాతికి రాష్ట్ర స్థాయిలో గౌరవం, గుర్తింపు లభించిందని నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వడ్డెర జాతి చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని, వడ్డెర ఓబన్న గారి ఆశయాలు, సామాజిక న్యాయం, హక్కుల సాధన పట్ల చేసిన సేవలు భవిష్యత్ తరాలకు అధికారికంగా చేరువ అవుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా వడ్డెర సంఘ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ జయంతిగా నిర్వహించడమే కాకుండా, వడ్డెర ఓబన్న జీవితం, త్యాగాలు పాఠ్యాంశాలలో చేర్చే దిశగా కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ గుర్తింపుతో జరగనున్న వడ్డెర ఓబన్న జయంతి వేడుకలకు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకానుండగా, వడ్డెర జాతి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వడ్డెర ఓబన్న జయంతి అధికారిక నిర్వహణతో వడ్డెర జాతికి న్యాయం జరిగిందని, ఇది రాజకీయంగా, సామాజికంగా కీలకమైన ముందడుగు అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లెపు సుబ్బరాయుడు, ఆలకుంట్ల నాగేంద్ర, సంపంగి నాగేంద్ర, వడ్డే వెంకటస్వామి, బత్తుల వెంకటయ్య, ఓర్సు కృష్ణమూర్తి, ఓర్సు సుబ్బయ్య, బత్తుల మహేష్, ఓర్సు ధర్మ తేజ, బత్తుల వెంకట రోహిత్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పట్ల అలా జరగడం బాధాకరం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 4:

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో రెండు రోజుల క్రితం జరిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జరిగిన సంఘటన బాధాకరమని మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి కంచర్ల లింగారెడ్డి ఆదివారం విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్న గౌరవం లేకుండా ఓ మహిళ అమర్యాదగా ప్రవర్తించడం దురదృష్టకరమన్నారు. సమావేశం లో మాట్లాడుతున్న బుడ్డా ప్రసంగానికి ఆదిలోనే ఆ మహిళ అడ్డు తగిలిందని ఈ విషయాన్ని తాను గుర్తించి ముఖ్యమంత్రి నిధి కింద ఒకసారి నిధులు మంజూరు అయిన తర్వాత మరల రావని తాను ఆ మహిళకు నచ్చచెప్పడం జరిగిందన్నారు. ఏదైనా సమస్య ఉంటే తాను వ్యక్తిగతంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోయి చర్యలు చేపడతానని ఆ మహిళకు నచ్చజెప్పడం జరిగిందని లింగారెడ్డి పేర్కొన్నారు. సభలో మరోసారి ఆ మహిళ ఎమ్మెల్యే ప్రసంగానికి అడ్డు తగిలిందని, సమావేశం అయిపోయిన తర్వాత నీ సమస్య వింటానని ఎమ్మెల్యే చెప్పడం జరిగిందన్నారు. సమావేశం అయిపోయిన తర్వాత ఎమ్మెల్యే ఆ మహిళను ఆప్యాయతగా పిలిచి సమస్యను చెప్పమని ఎమ్మెల్యే అడిగారని లింగారెడ్డి పేర్కొన్నారు. అయినప్పటికీ ఆ మహిళ వినకుండా ఎమ్మెల్యే ప్రతిష్టకు భంగం కలిగించేలా ప్రవర్తించిందని అన్నారు. తమ కుటుంబంలో ఇదివరకే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధి పొందిన మహిళ మరోసారి నిధులను రాబట్టుకునేందుకు ప్రయత్నించడం దారుణమని పేర్కొన్నారు. ఒకసారి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధులు మంజూరు అయిన తర్వాత మరో మూడు సంవత్సరాల వరకు నిధులు మంజూరు కావన్న విషయాన్ని ఎమ్మెల్యే వివరించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ వినకుండా ఆ మహిళ పరుషంగా మాట్లాడడాన్ని బట్టి గమనిస్తే, పదిమందిలో ఎమ్మెల్యేను అగౌరవపరచాలని ఉద్దేశంతో ఇతరుల ప్రోత్సాహంతో కుట్ర చేయాలని కంకణం కట్టుకున్నట్లుగా భావించాల్సి వస్తుందని అన్నారు. సమస్యలు వచ్చినప్పుడు, ప్రజా ప్రతినిధులు గ్రామాలకు వచ్చినప్పుడు, వారి సమస్యలను వివరించే ప్రయత్నం చేసుకోవాలి కానీ, శాసనసభ్యులు అన్న గౌరవం లేకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం సబబుగా లేదని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందరికీ నిధులు మంజూరు చేస్తున్నారని లింగారెడ్డి గుర్తు చేశారు. ఎమ్మెల్యే ఇంటికి ఎవరు వచ్చినా సమస్యలు ఓర్పుతో వింటారని, ఎవరిని నిందించరని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఇంటికి వచ్చిన వారందరినీ గౌరవంగా చూస్తారని, వచ్చిన వారిని ఇంటి మెట్లు యెక్కనీయకుండా బయటికి పంపిన దాఖలాలు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కుటుంబ రాజకీయ చరిత్రలో లేవని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో, అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో నిధులను మంజూరు చేస్తున్నారని లింగారెడ్డి పేర్కొన్నారు.

# నేడు :డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండిః

**-సర్కిల్ స్థాయిలోనూ :డయల్ యువర్ ఎస్ఈః**



తిరుపతి,చీఫ్ బ్యూరో జనవరి 4: పల్లె వెలుగు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5వ తేదీన ఉదయం 10:00 గం౹౹ల నుంచి మధ్యాహ్నం 12:30 గం౹౹ల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు.

**సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ**

ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం 10:00 గం౹౹ల నుంచి 12:30 గం౹౹ల వరకు నిర్వహించే డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 గం౹౹ల వరకు :డయల్ యువర్ ఎస్ఈః కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజేశారు.తిరుపతి: 8712652679, చిత్తూరు: 7993147979, నెల్లూరు: 08612320427
అన్నమయ్య: 9440817449
కడప: 08562242457
కర్నూలు: 7382614308
నంద్యాల: 7382618976
అనంతపురం: 9154790350
శ్రీసత్యసాయి: 9963707847
ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
సోమవారం 05-01-2026

# పిన్నమనేని సాయిబాబా కుటుంబానికి అండగా నిలుస్తాం: సీఎం చంద్రబాబు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

టీడీపీ నేత పిన్నమనేని సాయిబాబా గుండెపోటుతో మృతి.సికింద్రాబాద్ లో ఆయన కుటుంబాన్ని పరామర్శించిన సీఎం చంద్రబాబు.సాయిబాబా కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ.చివరి శ్వాస వరకు పార్టీకి సేవ చేశారని కొనియాడిన సీఎం.కృష్ణా జలాల వివాదంపై త్వరలో అన్ని విషయాలు వెల్లడిస్తానని వ్యాఖ్య.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇటీవల గుండెపోటుతో కన్నుమూసిన సికింద్రాబాద్ టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు పిన్నమనేని సాయిబాబా కుటుంబ సభ్యులను పరామర్శించారు. విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు... విమానాశ్రయం నుంచి నేరుగా సికింద్రాబాద్ లోని సాయిబాబా నివాసానికి వెళ్లారు. సాయిబాబా చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారి సాయిబాబా స్వాగతం పలికేవారని గుర్తుచేసుకున్నారు. చివరి శ్వాస వరకు పార్టీకి విధేయుడిగా పనిచేసిన గొప్ప వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వికలాంగుల కార్పొరేషన్ ఛైర్మన్‌గా సాయిబాబా చేసిన సేవలను ఆయన కొనియాడారు. సాయిబాబా కుటుంబం సమస్యల్లో ఉందని తెలిసిందని, వారికి పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పరామర్శ అనంతరం తిరిగి వెళుతుండగా, మీడియా ప్రతినిధులు తెలుగు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న కృష్ణా జలాల వివాదంపై సీఎంను ప్రశ్నించారు. దీనిపై ఆయన స్పందిస్తూ, cత్వరలోనే అన్ని విషయాలు చెబుతానుc అని క్లుప్తంగా సమాధానమిచ్చారు. ఇరు రాష్ట్రాల మధ్య నీటి వివాదం తీవ్రంగా ఉన్న తరుణంలో చంద్రబాబు చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# తెరవెనుక శక్తి సిలియా ఫ్లోరెస్... మదురో భార్యపై ఉన్న ఆరోపణలు ఇవే!




పల్లె వెలుగు

వెనెజువెలా అధ్యక్షుడి భార్య సిలియా ఫ్లోరెస్ పై అమెరికా తీవ్ర ఆరోపణలు

డ్రగ్స్ ముఠాలకు సహకరించేందుకు లంచాలు తీసుకున్నారని అభియోగం అధ్యక్షుడి హ్యాంగర్ నుంచే కొకైన్ రవాణా చేశారని కుటుంబ సభ్యులపై కేసు అధ్యక్షుడు మదురోపై కూడా నార్కో టెర్రరిజం ఆరోపణలు .దేశంలో అత్యంత శక్తివంతమైన మహిళగా సిలియాకు పేరు.వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్ ప్రస్తుతం అమెరికా కస్టడీలో ఉన్న సంగతి తెలిసిందే. శనివారం నాడు నిర్వహించిన ఆపరేషన్ లో అమెరికా బలగాలు మదురోను, ఆయన భార్యను అదుపులోకి తీసుకుని అమెరికా తరలించారు. కాగా, వెనెజువెలా దేశంలో అత్యంత శక్తివంతమైన మహిళగా భావించే సిలియా ఫ్లోరెస్ పై అమెరికా ప్రాసిక్యూటర్లు సంచలన ఆరోపణలు చేశారు. మాదకద్రవ్యాల రవాణాను సులభతరం చేసేందుకు ఆమె లంచాలు స్వీకరించారని, దేశంలోని యాంటీ-డ్రగ్ కార్యాలయాన్ని తన ప్రయోజనాల కోసం వాడుకున్నారని తీవ్రమైన అభియోగాలు మోపారు. ఈ పరిణామం మదురో ప్రభుత్వానికి అంతర్జాతీయంగా తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది.అమెరికా ఇండిక్ట్‌మెంట్ ప్రకారం, డ్రగ్స్ రవాణాను సులభతరం చేసేందుకు సిలియా ఫ్లోరెస్ లక్షలాది డాలర్ల లంచాలు స్వీకరించినట్లు ఆరోపణలున్నాయి. 2007లో ఓ ప్రముఖ డ్రగ్ ట్రాఫికర్‌ను, అప్పటి వెనెజువెలా జాతీయ యాంటీ-డ్రగ్ కార్యాలయ డైరెక్టర్ నెస్టర్ రెవెరోల్ టోరెస్‌కు పరిచయం చేసేందుకు ఆమె ఈ లంచాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఆ తర్వాత ఆ డ్రగ్స్ స్మగ్లర్, డైరెక్టర్‌కు నెలవారీ లంచాలతో పాటు, కొకైన్‌తో వెళ్లే ప్రతి విమానానికి సుమారు 1 లక్ష డాలర్లు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. ఈ మొత్తంలో కొంత భాగం సిలియా ఫ్లోరెస్ కు చేరినట్లు అమెరికా ఆరోపిస్తోంది. నెస్టర్ రెవెరోల్‌పై 2015లోనే న్యూయార్క్‌లో నార్కోటిక్స్ కేసు నమోదైంది. ప్రస్తుతం ఆయన పరారీలో ఉన్నారు.

# ప్రజలపై విద్యుత్ భారం పడనీయం: మంత్రి టి.జి. భరత్





-గత ప్రభుత్వ పాపాలే ప్రస్తుత ఇబ్బందులకు కారణం

-టీడీపీ నగర కమిటీ ఆత్మీయ సమావేశంలో మంత్రి ఘాటు వ్యాఖ్యలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ స్పష్టం చేశారు. కర్నూలు నగరంలోని తనీష్ ఫంక్షన్ హాలులో టీడీపీ నగర అధ్యక్షుడు కొరకంచి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఃఆత్మీయ సమావేశంఃలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ప్రజల పక్షపాతి మన ప్రభుత్వం:**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం తన ఐదేళ్ల పాలనలో ఏకంగా 9 సార్లు కరెంటు చార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరిచిందని మండిపడ్డారు. గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వల్లే ఇప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. 2019-24 మధ్య కాలానికి సంబంధించి రూ.4,498 కోట్ల ట్రూఅప్ ఛార్జీల వసూలుకు ఏపీఈఆర్సీ అనుమతి కోరినప్పటికీ.. ఆ భారాన్ని ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించాలని సీఎం నిర్ణయించారని వెల్లడించారు.

**అభివృద్ధిపైనే నా దృష్టి.. టార్గెట్ చేస్తే సహించను:**

రాజకీయ ప్రత్యర్థులకు మంత్రి భరత్ ఈ సందర్భంగా గట్టి హెచ్చరిక జారీ చేశారు. నా ఆలోచన అంతా కర్నూలు అభివృద్ధి పైనే ఉంది. అనవసరంగా నన్ను టార్గెట్ చేయొద్దు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా నా నియోజకవర్గంలో వచ్చి రాజకీయాలు చేస్తే బాగుండదు. నేను రాజకీయాలు మొదలుపెడితే వారికే ఇబ్బందిc అని ఘాటుగా వ్యాఖ్యానించారు. అధిష్టానానికి తనపై నమ్మకం ఉందని, టీడీపీ ఉన్నంత కాలం తాను మంత్రిగానే ఉంటానని ధీమా వ్యక్తం చేశారు.

**పార్టీ బలోపేతానికి పిలుపు:**

నూతనంగా ఎన్నికైన నగర కమిటీ సభ్యులను అభినందించిన మంత్రి.. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షమ పనులను బూత్ స్థాయిలోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు ఆకేపోగు ప్రభాకర్, కార్పొరేటర్లు పరమేష్, కైపా పద్మలత రెడ్డి, తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షుడు అబ్బాస్ మరియు బూత్ ఇంచార్జిలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి టీజీ భరత్

-లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి

-దివ్యాంగుల కోసం 'ఏడు వరాలు' ప్రకటించిన సీఎం చంద్రబాబు

-తక్షణమే ఐదు కంప్యూటర్ల మంజూరుకు హామీ




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షమానికి కూటమి ప్రభుత్వం పూర్తి అంకితభావంతో పనిచేస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఆదివారం కర్నూలులోని బి.క్యాంప్‌లో లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డితో కలిసి ఆయన బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కోసం 'ఇంద్రధనస్సు' వంటి ఏడు అద్భుతమైన వరాలను ప్రకటించారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**కర్నూలు దివ్యాంగులకు ప్రత్యేక హామీ:**

స్థానికంగా ఉన్న దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని మంత్రి హామీ ఇచ్చారు. దివ్యాంగుల విద్యావసరాల కోసం తక్షణమే ఐదు కంప్యూటర్లను మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానని ప్రకటించారు. దివ్యాంగులు తమను తాము తక్కువగా అంచనా వేసుకోకుండా, ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షంచారు.

**ముఖ్యమంత్రి నిరంతర శ్రమ:**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల కోసం అనుక్షణం శ్రమించే నాయకుడని, ఆయన సారథ్యంలో దివ్యాంగుల సంక్షమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా రూపొందించిన నూతన క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పుష్పరాజ్, ప్రజాప్రతినిధులు, దివ్యాంగుల సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్టార్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలు

నంద్యాల . జనవరి 04 . (పల్లె వెలుగు ):





నంద్యాల పట్టణం స్థానిక నందమూరినగర్ లోని స్టార్ సొసైటీ నేత సుభాష్ చంద్రబోస్ ఆవాసియ విద్యాలయ బుడగ జంగాల హాస్టల్ నందు ఎరుకల రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అణగారిన విద్యార్థులకు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి జన్మదిన సందర్భంగా హాస్టల్ నందు కేకు కట్టు చేసినా అనంతరము విద్యార్థిని విద్యార్థులకు కలర్ రైస్,చికెన్, అరటిపండు భోజనాలు ఏర్పాటు చేశారు.ఎరుకల రాజేశ్వరమ్మ మాట్లాడుతూ బైరెడ్డి శబరి నంద్యాల ప్రజలకు ఎంతో సేవలందిస్తు నారని మినరల్ వాటర్ ప్లాంట్లు, రైలు సదుపాయాలు మెడికల్ సదుపాయాలు ఆమె పేద ప్రజలకు ఎంతో సహాయం చేయుచున్నారు.కాబట్టి ఆమె మరి ఎన్నో సేవ కార్యక్రమాలుచేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమంలో స్టార్ సొసైటీ ప్రధాన కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మ, లక్ష్మదేవి, కమలాభి, హుస్సేన్ బి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలి .మంత్రి ఎన్ఎండీ ఫరూక్





**-ఘనంగా ఆంజనేయ కోదండరామ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం .**

**-ఆలయ అభివృద్ధికి సహకరిస్తామన్న ఐఎంఏ, రోటరీ సభ్యులు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

అందరి ఆశీస్సులు, సహాయ సహకారాలతో సహాయ సహకారాలతో జిల్లాలోని ప్రముఖ దేవాలయాలు, పుణ్యక్షేత్రాలను మరింత అభివృద్ధి చేసి టూరిజం హబ్ గా చేస్తామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. కోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధి బాధ్యత ట్రస్ట్ పైనే ఉందని, ఆలయ అభివృద్ధిలో ధనికులు, దాతలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థానం ప్రాంగణంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం నిర్వహించారు. చైర్మన్ గా డాక్టర్ వి.అనిల్ కుమార్, సభ్యులుగా పద్మావతి, బజరి, నాగయ్య, భారతి, గురు బాబు, వెంకటలక్ష్మ, జంబులయ్య, సుబ్బయ్యలతో దేవదాయ శాఖ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ డాక్టర్ అనిల్ కు ఈ అవకాశాన్ని ఆ భగవంతుడే ఇచ్చాడని వైద్య వృత్తిలో ఉంటూ, సేవలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులను పూర్తి చేసి నూతనంగా కళ్యాణ మండపం ఏర్పాటు కూడా కృషి చేస్తామని చెప్పారు. ఆలయ ధర్మకర్తల మండలి నూతన చైర్మన్ గా ప్రమాణం చేసిన డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీరాములవారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రంలో తమ ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో అదృష్టం అన్నారు. భగవంతుడికి సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, షారుక్ లకు కృతజ్ఞుడుగా ఉంటానని చెప్పారు. తాను ఆంజనేయ స్వామి భక్తుడిని, వైద్య వృత్తిలో ఉన్నప్పటికి సేవ చేయాలన్న సంకల్పంతోనే వచ్చానని తెలిపారు. తనకు చిన్నప్పటి నుంచి మంత్రి ఫరూక్ కుటుంబంతో ఎంతో సాన్నిహిత్యం ఉందని, అందరి సహకారంతో నూతన కళ్యాణమండపం ఏర్పాటుతోపాటు ఆలయ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, రోటరీ మాజీ గవర్నర్లు ఏవిఆర్ ప్రసాద్, రామచంద్రరావు, శ్రీరామ్ మూర్తి, ఐఎంఏ నేత డాక్టర్ రవి కృష్ణ తదితరులు మాట్లాడుతూ ఆంజనేయ కోదండరామ స్వామి దేవాలయం ఎంతో పవిత్రమైనదని, శతాబ్దాల చరిత కలిగిన ఈ ఆలయంలో పూజలు చేస్తే కోర్కెలు తీరుతాయని ఎంతో నమ్మకమని చెప్పారు. వైద్య వృత్తిలో ఉన్నప్పటికీ పట్టణంలోని వైద్యులు సేవ చేయడంలో ముందుకు రావడం ఎంతో గర్వకారణం అన్నారు. తమ ఆదాయంలో కొంత మూలాన్ని సేవకు వినియోగిస్తున్నారని, వైద్యుల సేవలు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ప్రశంసించారు. సమావేశానంతరం నూతన ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులను, కార్యక్రమానికి హాజరైన విశిష్ట అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# కరెంటు లేదు, తిండి లేదు, షాపుల ముందు బారులుతీరిన ప్రజలు... వెనిజులాలో ప్రస్తుత పరిస్థితి ఇదీ!

**వెనెజువెలాపై అమెరికా ఆకస్మిక సైనిక దాడులు**




పల్లె వెలుగు

విద్యుత్ గ్రిడ్ దెబ్బతినడంతో అంధకారంలో రాజధాని కారకాస్. ఆహారం, ఫోన్ ఛార్జింగ్ కోసం ప్రజల తీవ్ర ఇబ్బందులు. అక్కడి దుస్థితిని మీడియాకు వివరించిన భారతీయుడు సునీల్ మల్హోత్రా. రంగంలోకి దిగిన భారత రాయబార కార్యాలయం, ప్రత్యేక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు.వెనెజువెలాపై అమెరికా జరిపిన ఆకస్మిక మెరుపు దాడులతో ఆ దేశం అంధకారంలోకి జారుకుంది. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా జరిగిన ఈ దాడుల్లో కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్ గ్రిడ్‌లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో దేశ రాజధాని కారకాస్‌తో పాటు అనేక నగరాలు, పట్టణాలు అంధకారంలో చిక్కుకున్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారింది. ఆహారం, తాగునీరు, మందులు వంటి నిత్యావసరాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ దాడుల తదనంతర పరిణామాలను, అక్కడి ప్రజల దయనీయ స్థితిని కారకాస్‌లో నివసిస్తున్న సునీల్ మల్హోత్రా అనే భారతీయుడు మీడియాకు వివరించారు.

**ఆహారం కోసం గంటల తరబడి నిరీక్షణ**

దాడుల ప్రభావంతో దేశంలో తీవ్ర భయాందోళనకర వాతావరణం నెలకొందని సునీల్ మల్హోత్రా తెలిపారు. cఅమెరికా దాడులతో భారీ నష్టం వాటిల్లింది. ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థ కుప్పకూలింది. కరెంటు లేకపోవడంతో కారకాస్‌లోని అన్ని ప్రధాన సూపర్ మార్కెట్లు, పెద్ద దుకాణాలు మూతపడ్డాయి. కేవలం కొన్ని చిన్న దుకాణాలు మాత్రమే తెరిచి ఉన్నాయి. వాటి ముందు నిత్యావసరాల కోసం ప్రజలు బారులు తీరుతున్నారు. ఒక్కో దుకాణం ముందు 500 నుంచి 600 మంది వరకు పొడవైన క్యూలలో గంటల తరబడి నిలబడుతున్నారు. మందుల కోసం ఫార్మసీల వద్ద కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోందిc అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా జంకుతున్నారని, దీంతో నగరంలోని చాలా ప్రాంతాలు నిర్మానుష్యంగా మారాయని ఆయన పేర్కొన్నారు.

# భగవద్గీత జీవనగీత-ఇంటింటికి భగవద్గీత కార్యక్రమం









**-బాణాల లక్ష్మనారాయణ ఆచార్యులు**

ఆత్మకూరు. జనవరి 04 . (పల్లె వెలుగు ):

సామాజిక సేవకులు బాణాల లక్ష్మ నారాయణార్యులు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, ఆత్మకూరు పట్టణం, వడ్లవీధిలో వెలసిన శ్రీ కాళికామాత ఆలయం నందు ఇంటింటికి భగవద్గీత పేరుతో భగవద్గీత గ్రంథ వితరణ జరిగింది. ఉదయం ముందుగా గోపూజ, గణపతిపూజ, పుణ్యహవాచనం, శివ సహస్ర లింగార్చన, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణతో పాటు సాయంత్రం ఇంటింటికి భగవద్గీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులు కర్నూలు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు మార్కండేయాచారి, మారం భానుమూర్తి, విశిష్ట అధితులు యూనియన్ బ్యాంకు విశ్రాంత మేనేజర్ పరశురాముని రామకృష్ణ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, ఆర్. ఎస్.ఎస్. ఆత్మకూరు ప్రముఖ్ చిలకల వాసుదేవరెడ్డి పాల్గొని భగవద్గీత ఆవశ్యకత గురించి వివరించారు. భగవద్గీత జీవనగీతఅని, మృత్యుభయాన్ని తొలగించి, సన్మార్గాన నడిపింపచేసే శక్తి భగవద్గీతకు మాత్రమే ఉన్నదని చాటారు. ఈ కార్యక్రమంలో తర్లుపాటి మల్లికార్జున, తుపాకుల రాఘవాచారి బొల్లు చిన్న లింగమూర్తి, అనిల్ కుమార్, బొల్లు రాఘవేంద్ర, తిరుపతి సంస్కృత విద్యాపీఠం విద్యార్థిని బాణాల కావేరి, బాణాల చందన, తుపాకుల గిరిజాదేవి, బొల్లు సునయన, సురేఖ, సుమలత, లీలావతమ్మ, దుర్గతో పాటు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భగవద్గీత వితరణ అనంతరం భక్తాదులందరికీ అల్పాహార ప్రసాదాలను అందించారు.

# మన ꞉తేజస్꞉ యుద్ధ విమానం తొలి గగన విహారానికి 25 ఏళ్లు

పల్లె వెలుగు




స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన తేజస్ విమానం.2001 జనవరి 4న బెంగళూరులో తొలిసారి నింగికెగిసిన యుద్ధ విమానం.శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల కృషిని కొనియాడుతూ ఐఏఎఫ్ ట్వీట్.ఇటీవలే మరో 97 తేజస్ ఎంకే-1ఏ విమానాల కొనుగోలుకు ఒప్పందం.భారత రక్షణ రంగ చరిత్రలో ఇదొక సువర్ణాధ్యాయం. స్వదేశీ పరిజ్ఞానంతో, పూర్తి స్థాయి భారతీయ సాంకేతికతతో రూపొందిన తేజస్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎల్సీఏ) నింగికెగిసి నేటికి సరిగ్గా 25 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఆదివారం ప్రత్యేక సందేశాన్ని విడుదల చేసింది. ఏడీఏ శాస్త్రవేత్తలు, హెచ్ఏఎల్ ఇంజనీర్లు, టెస్ట్ పైలట్ల కృషి వల్లే ఈ అద్భుతం సాధ్యమైందని, ఆత్మనిర్భర్ భారత్ సాధనలో ఆకాశమే హద్దు అని ఐఏఎఫ్ కొనియాడింది. 2001 జనవరి 4న బెంగళూరులోని హెచ్ఏఎల్ ఎయిర్‌పోర్ట్ నుంచి టెక్నాలజీ డెమోన్‌స్ట్రేటర్ (టీడీ-1)గా తేజస్ తన తొలి ప్రయాణాన్ని ప్రారంభించింది. వింగ్ కమాండర్ రాజీవ్ కొథియాల్ ఈ విమానాన్ని విజయవంతంగా నడిపి చరిత్ర సృష్టించారు. 1983లో పాత విమానాల స్థానంలో కొత్తవి తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రారంభమైన ఎల్సీఏ ప్రాజెక్ట్.. నేడు అత్యాధునిక తేజస్ ఎంకే-1ఏ స్థాయికి ఎదిగింది. ఈ ప్రస్థానంలో తేజస్ ఎన్నో కీలక మైలురాళ్లను అధిగమించింది. 2025 చివర్లో రూ. 62,370 కోట్ల విలువైన మరో 97 తేజస్ ఎంకే-1ఏ యుద్ధ విమానాల తయారీకి హెచ్ఏఎల్ ఆర్డర్ దక్కించుకోవడం విశేషం. ఇప్పటికే ఉన్న 83 జెట్ల ఆర్డర్లకు ఇది అదనం. ఇక ప్రైవేట్ రంగ భాగస్వామ్యంలో భాగంగా, హైదరాబాద్‌కు చెందిన వెమ్ టెక్నాలజీస్ తయారు చేసిన సెంటర్ ఫ్యూజ్‌లేజ్ (విమాన మధ్య భాగం)ను 2025 మే నెలలో హెచ్ఏఎల్‌కు అప్పగించారు.

# చాగలమర్రిలో ఘనంగా శ్రీ వాసవి ఇంటర్ కళాశాలలో 47వ వార్షికోత్సవ వేడుకలు







చాగలమర్రి : పల్లె వెలుగు, బీ

నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణంలోని శ్రీ వాసవి ఇంటర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.శ్రీ వాసవి విద్యాసమాజం గౌరవ అధ్యక్షుడు మురికి వేణుగోపాల్ , అధ్యక్షులు క్రిష్ణం శివప్రసాద్ అధ్యక్షతన కళాశాల 47వ వార్షికోత్సవం నిర్వహించారు.ఆళ్ళగడ్డ డీఎస్పీ ప్రమోద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.శ్రీ వాసవి డిగ్రీ కళాశాల నుంచి ఇంటర్ కళాశాల వరకు డీఎస్పీ ప్రమోద్ ను గౌరవంగా స్వాగతం పలికారు.ఈ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను అందజేసారు.అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.కళాశాల యాజమాన్యం డీఎస్పీ ప్రమోద్ ను శాలువ కప్పి సత్కరించారు. కళాశాల అధ్యాపకులు కలసికట్టుగా విశ్రాంతి ప్రిన్సిపల్ వేముల పోలిశెట్టికి , శాలువ కప్పి పూలమాల వేసి సన్మానించారు.కళాశాల పెద్దలు విద్యార్థులు మంచిగా చదివి ఉజ్వల భవిష్యత్ గా ఎదగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రమోద్ , ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక గౌరవ అధ్యక్షుడు వంటేరు శ్రీనివాసు రెడ్డి , శ్రీ వాసవి ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ ఓబులేసు , కరెస్పాడెంట్ ఆర్.ఎస్ రమణ గుప్త , సెక్రటరీ టి.విద్యా సాగర్ , డైరెక్టర్ బి.మాధవ్ , వై.శివ రామ్ రెడ్డి , విశ్రాంతి రిటైర్డ్ ఎకనామిక్స్ లేక్చరర్ ఈ.రామకృష్ణ భగవాన్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షాబుద్దీన్, కరెస్పాడెంట్ బడిగెంచల రఘురాం , సెక్రటరీ బొడ్డు పుల్లారెడ్డి , ట్రెజరర్ రామశేషయ్య , విద్యార్థిని , విద్యార్థులు , నాన్ టీచింగ్ స్టాఫ్ , తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
సోమవారం 05-01-2026

## నేడు గచ్చుబావి శివాలయానికి.. సుంకిరెడ్డి

**కల్వకుర్తి జనవరి 4 పల్లె వెలుగు దినపత్రిక:**



కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని పురాతనమైన గచ్చుబావి శివాలయాన్ని సోమవారం టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించనున్నారు. వారు మాట్లాడుతూ.. సోమవారం ఉదయం 10:00 గంటలకు కల్వకుర్తి లోని పురాతన గచ్చు బావి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ పూజా కార్యక్రమానికి భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేసిన.. వార్డు సభ్యులు లస్కర్ అఖిల వెంకటేష్



**వెల్దండ జనవరి 4 పల్లె వెలుగు దినపత్రిక:**
గ్రామంలోని యువకులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని వార్డు సభ్యులు లస్కర్ అఖిల వెంకటేష్ తన సొంత డబ్బుతో క్రీడాకారులకు వాలీబాల్ కిట్ ను గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చల్ల వెంకట్ రెడ్డిల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప సర్పంచ్ చొప్పరి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసోజు బ్రహ్మచారి, వెల్దండ వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ, వార్డు సభ్యులు అందోజు శిరీష శ్రీనివాస్ చారి, బుడ్డం వెంకటయ్య, పోలే అర్జున్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, గ్రామ యువకులు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం.. సునీత ఆనంద్



**వెల్దండ జనవరి 04 పల్లె వెలుగు దినపత్రిక:**
వెల్దండ మండల కేంద్రంలోని నాలుగవ వార్డు లో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రామ్ నగర్ కాలనీలో వార్డ్ మెంబర్ జంగిలి సునీత ఆనంద్ ఆదివారం ఈదమ్మ దేవాలయం పరిసర ప్రాంతంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను, రోడ్డుపై గుంతలను తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించారు. రాంనగర్ కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలైన.. వీధి దీపాలు, అండర్ డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జంగిల్ యాదగిరి, ఈదులపల్లి జగన్, ఆంద్రయ్య,ప్రభుదాస్, శ్రీను, తిరుపతయ్య, రాజు, వెంకటయ్య, గోరటి బొందయ్య, అంజయ్య, జంగిలి వెంకటయ్య, మట్ట బుచ్చయ్య, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్ ను సన్మానించిన.. సర్పంచ్

**వెల్దండ జనవరి 4 పల్లె వెలుగు దినపత్రిక:**



మండలంలోని పోతేపల్లి గ్రామ నూతన సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ ఆదివారం కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ యడ్మ సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎడ్మ సత్యం మాట్లాడుతూ.. పోతేపల్లి ప్రజల సంక్షమం కోసం, గ్రామ అభివృద్ధి కోసం, నూతన పాలకవర్గం సమిష్టిగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు అశోక్ కుమార్, అంచ కృష్ణ గౌడ్, రవి గౌడ్ మరియు గ్రామస్తులు కలవడం జరిగింది.

# ఉచిత డయాబెటిక్ రెటినోపతి అవగాహన సదస్సు







**నంద్యాల . జనవరి 04 . (పల్లె వెలుగు ):**
సమాజం పట్ల మా సామాజిక బాధ్యతలో భాగంగా, మేము స్వామి నేత్రాలయం స్కిన్ కేర్ సెంటర్ తరపున డాక్టర్ ఎన్. పెదస్వామి ఎన్. సుభద్ర దేవి ఛారిటబుల్ సొసైటీని ప్రారంభించాము. శ్రీ సత్యసాయి సేవా సమితి సహాయంతో ప్రతి నెలా 20 నుండి 30 ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలు చేస్తున్నాము. మధుమేహం మరియు దాని వల్ల కలిగే అంధత్వం పెరుగుతున్న దృష్ట్యా, మేము ఈ సంవత్సరం ఉచిత డయాబెటిక్ రెటినోపతి అవగాహన మరియు స్క్రీనింగ్ శిబిరాలను ప్రారంభించాము. డాక్టర్ ఉదయశంకర్ మార్గదర్శకత్వం మరియు సహాయంతో మేము యర్రగుంట్ల, ఉడ్మాల్పురం, పన్యం మరియు రేవనూరులో ఈ శిబిరాలను నిర్వహించాము. గత నెలలో మేము గెలివి వెంకటేశ్వర విద్యాలయం మరియు శ్రీ శారదా విద్యాపీఠంలోని పాఠశాల విద్యార్థులకు ఉచిత స్క్రీనింగ్ నిర్వహించాము. ఈ రోజు మేము ఉపాధ్యాయులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత డయాబెటిక్ రెటినోపతి అవగాహన మరియు స్క్రీనింగ్, అలాగే ఉచిత చర్మ సంరక్షణ శిబిరాన్ని నిర్వహించాము.సుమారు 100 మంది సభ్యులు (ఉపాధ్యాయులు మరియు వారి కుటుంబ సభ్యులు) మా సేవలను ఉపయోగించుకున్నారు.

# ఘనంగా ఎంపీ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలు





**నంద్యాల . జనవరి 04 . (పల్లె వెలుగు ):**
నంద్యాల పట్టణంలోని స్థానిక జగజ్జనని నగర్ ఆరవ వార్డులో ఉన్న డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ కార్యాలయం దగ్గర హ్యూమన్ రైట్స్ మహిళా అధ్యక్షురాలు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు వహీదా ఆధ్వర్యంలో, ఆమె సహకారంతో దివ్యాంగుల మధ్య కేకు కటింగ్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సేఫ్టీ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథరెడ్డి , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పర్లా దస్తగిరి హాజరయ్యారు.అనంతరం నరహరి విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ... నంద్యాల ఎంపీ శ్రీమతి బైరెడ్డి శబరికి దివ్యాంగులు సహాయం చేయడం అంటే చాలా ఇష్టమని, దివ్యాంగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షమ పథకాలను దివ్యాంగులకు అందేలా చూస్తామని, ఎంపీ బైరెడ్డి శబరి సహకారంతో దివ్యాంగులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పర్లా దస్తగిరి మాట్లాడుతూ ఎంపీ బైరెడ్డి శబరి కేంద్రం నుండి రాష్ట్రానికి ఎక్కువ శాతం నిధులు వచ్చేలా కృషిచేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. టిడిపి మహిళా నాయకురాలు వహీదా మేడం మాట్లాడుతూ దివ్యాంగులకు ఎంపీ బైరెడ్డి శబరి ఎంపీ నిధుల నుండి బ్యాటరీట్రై సైకిల్స్, వయోవృద్ధులకు వీల్ చైర్స్ వాకర్స్, దివ్యాంగుల సంక్షమానికి కృషి చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం దివ్యాంగులకు రంజాన్ తోఫా తో పాటు, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ రోజున కూడా దివ్యాంగులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు దివ్యాంగులకు చేస్తానని అన్నారు. అనంతరం 50 మంది నిరుపేద దివ్యాంగులకు నిత్యవసర సరుకులతో పాటు అన్నవితరణ కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, డిజేబుల్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి జహీరుద్దీన్, సభ్యులు బాల తిమ్మయ్య, అబ్దుల్ హమీద్, వినోద్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జైపాల్ రెడ్డి పేరుతో కల్వకుర్తి ని జిల్లాగా ప్రకటించాలి

**వెల్దండ జనవరి 4 పల్లె వెలుగు దినపత్రిక:**



కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పేరుతో కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కల్వకుర్తి పట్టణానికి చెందిన న్యాయవాది భోజరాజు ప్రశాంత్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలోని కేశంపేట్, ఆమనగల్, కర్నూల్ జిల్లాలోని డిండి, చారకొండ, ఊర్కొండ, మిడ్జిల్, మాడ్గుల, తలకొండపల్లి, వంగూరు, కల్వకుర్తి, వెల్దండ మండలాలను కలుపుకొని కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆయన కోరారు. మన ప్రాంతవాసి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి ఉండటం కల్వకుర్తి ప్రజల అదృష్టంగా భావించాలని, ఆయనపై తనకు నమ్మకం ఉందంటూ.. కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దైవానికి ఇలా నమస్కరించాలి

**పల్లె వెలుగు జనవరి 4**



అనునిత్యం ఆలయానికి వెళ్లి దైవ దర్శనం చేసుకునేవాళ్లు కొందరైతే, పర్వదినాల్లో విశేషమైన రోజుల్లో మాత్రమే ఆలయానికి వెళ్లి స్వామివారికి పూజాభిషేకాలు జరిపించేవాళ్లు కొందరు. ఆలయానికి వెళ్లిన ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలనే ఎక్కువగా కోరుకుంటూ వుంటారు. అయితే ఈ సమయంలో భక్తులు స్వామివారికి ఎదురుగా నుంచుని ఆయన దర్శనం చేసుకుంటూ వుంటారు. అలా కాకుండా భక్తులు ఒక వైపున .. పక్కకి నిలబడాలని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్

**-బహుమతులు అందించిన టిడిపి మండల నాయకులు**



**నందవరం పల్లె వెలుగు జనవరి 4**
నందవరం మండల పరిధిలో పెద్ద కొత్తిలి గ్రామ పంచాయతీ లోని సంజీవపురం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు.ఈ టోర్నమెంట్ కు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు దేశాయ్,టిడిపి బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి,గజేంద్ర రెడ్డి లు ముఖ్య అతిధులగా హాజరైయ్యారు.ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ జరగగా మొదటి బహుమతి ఎమ్మిగనూరు టీం కు ఇరవై వేలు రూపాయలు,రెండవ బహుమతి సంజీవపురం టీం కు పది వేలు రూపాయలు ప్రధానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ యువత కు క్రీడలు అవసరమాని క్రీడాకారులు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలని సూచించారు.అనంతరం ముఖ్య అతిధులను ఆర్గనైజర్లు,క్రీడాకారులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న కొత్తిలి బ్రహ్మానందరెడ్డి, గురజాల శివారెడ్డి, మాచపురం సుధాకర్ రెడ్డి,నది కైరవాడి వీరారెడ్డి, పెద్ద కొత్తిలి మాజీ ఎంపిటిసి ఏజీఖేల్,ముగతి మాజీ సర్పంచ్ బాలరాజు, మిట్టసోమాపురం లింగన్న, హాలహర్వి వెంకట్రాముడు, హాలహర్వి రాఘప్ప,పేట రాముడు, ఇబ్రహీంపురం గాలేప్పా,చాకలి ఈరన్న, నరసింహులు, వెంకటేష్ ,శ్రీనివాసులు, మల్లికార్జున, బెస్త ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



సోమవారం 05-01-2026

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499



## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా -సర్పంచ్ కొండల్ యాదవ్







**జనవరి 04 పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామ సర్పంచ్ తగుళ్ళ కొండల్ యాదవ్ గ్రామ అభివృద్ధి పై ఫోకస్ పెట్టారు. శనివారం గ్రామంలో ఎల్ఈడి బల్బులను వేయించడం జరిగింది. అలాగే.. రైతు వేదిక చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, అనంతరం.. గ్రామంలో అంజి మాస్టర్ సహకారంతో ఉచిత ఆధార్ సెంటర్ ను సందర్శించి ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని సర్పంచ్ కోరారు. గ్రామంలోని మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేశారు. తదనంతరం.. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకల సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తగుళ్ళ కొండల్ యాదవ్, ఉపసర్పంచ్ శారదా బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు ఉడుత శివా యాదవ్, అశోక్ కుమార్, మార్కండేయుడు, కృష్ణ గౌడ్, వావిళ్ళ కొండల్ యాదవ్, ఎగిరి శెట్టి శివ, ఉడుత బాలస్వామి, వావిళ్ళ యాదగిరి, ముంత మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆదోని జిల్లాగా ప్రకటించాల్సిందే





**-ఆదోని జిల్లా ఉద్యమానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

**ఆదోని పల్లె వెలుగు జనవరి 4**

ఆదోని జిల్లాగా ప్రకటించాల్సిందేనని ఆదోని జిల్లా ఏర్పడే వరకు మా పోరాటం ఆగదని తెర్నేకల్ సురేందర్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు, జేఏసీ ఆధ్వర్యంలో 50 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించారు, ఆదోని జిల్లా ఉద్యమానికి పోరాటం చేస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ జేఏసీ కమిటీ వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆయన అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నియోజకవర్గాల ప్రజల కోరిక ఆదోని జిల్లానే లక్ష్యంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రజలు సొంతంగా ఉద్యమ బాట చేపట్టారని, ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లా కావాల్సిందేనని ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ముందుంటామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హాలిగేర కేశం వెంకట రెడ్డి, ఐనకల్లు రామిరెడ్డి, గుమ్మ రాళ్ల రామంజిని, ఎల్లార్తి అశోక్ కుమార్ రెడ్డి, యాటకల్లు శ్రీనివాసరెడ్డి, జేఏసీ నాయకులు రఘురామయ్య, నరేంద్ర యాదవ్, అయ్యాలప్ప, గోపాల్ ఆచారి, మరియు యం.ఆర్.పి.యస్. నాయకులు జగన్, హనుమంతు, బాలస్వామి, మాల మహానాడు నాయకులు దాసరి నరేష్, గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధంలో ఉన్న వెనుజుల అధ్యక్షుడు నికోలస్ మధురోను వెంటనే విడుదల చేయాలి

**-వెంటనే విడుదల చేయాలి సిపిఎం పార్టీ ఆదోని**





**ఆదోని పల్లె వెలుగు జనవరి 4**

లాటిన్ అమెరికా దేశమైన వెనిజులా దేశంపై అమెరికా ఉగ్ర దాడిని ఖండిస్తూ అమెరికా నిర్బంధంలో ఉన్న వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మధురో మరియు అతని భార్యను వెంటనే విడుదల చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదోనిలో నిరసన తెలియజేసింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి ఎస్ గోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆదోని మండల కార్యదర్శి కే లింగన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు దీ.తిప్పన్న మాట్లాడుతూ అమెరికా తన ఆధిపత్యం కోసం బలహీనమైన దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తూ స్వ లాభం కోసం ఆ దేశ ప్రజల పై దాడులు చేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు.ప్రస్తుతం వెనిజులా అధ్యక్షుడిగా కొనసాగుతున్న నికోలస్ మధురో మరియు అతని భార్య సిలియా ఫ్లో రెస్ ను కూడా అమెరికా సైన్యం నిర్బంధంలో ఉంచుకొని వెనిజులలో తన ఆధిపత్యం మరియు చమురు కోసం భయపెట్టాలని చూస్తుందని విమర్శించారు. ఇప్పటికే ప్రపంచ దేశాలన్నీ కూడా వెనిజులాపై అమెరికా దాడిని ఖండిస్తున్నాయని, ఐక్యరాజ్యసమితి కూడా ఖండించిందని అన్నారు. అమెరికా తన సామ్రాజ్యవాదాన్ని విడనాడాలని లేనిపక్షంలో తీవ్ర ప్రతిఘటన ఎదురుకాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ, మండల, నాయకులు కృష్ణమూర్తి, భాష, తిక్కప్ప, డివైఎఫ్ఐ నాయకులు రాజు మరియు ఆటో యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజీబీవీ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు.



**జనవరి 4 పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ పాపిశెట్టి రామన్న ముఖ్య అతిథిగా హాజరై, కేజీబీవీ ఎస్ ఓ మేడం స్రవంతి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాస్టల్లో నెలకొన్న విద్యుత్ సమస్యను ఎస్ ఓ, రామన్న దృష్టికి తీసుకుపోవడం జరిగింది. హృదయ దాతృత్వంతో పెద్ద మనసు చాటుకున్న రామన్న కేజీబీవీకి ఇన్వర్టర్ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ స్రవంతి మరియు ఉపాధ్యాయునిరాలు ప్రసన్న, సరిత, అమరావతి, ఉమాదేవి, రమా సుల్తానా, కవిత మరియు శ్రీను నాయక్, రమేష్ యాదవ్,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అధికారులను ఘనంగా సన్మానించిన పోతె పల్లి పాలక వర్గం.



**జనవరి 04 పల్లె వెలుగు దినపత్రిక:**

వెల్దండ మండలంలోని పోతెపల్లి గ్రామ సర్పంచ్ తగుళ్ళ కొండల్ యాదవ్, మరియు వార్డు సభ్యులు వెల్దండ మండల తహసిల్దార్ కార్తీక్ కుమార్, సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి లను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండల్ యాదవ్ , ఉప సర్పంచ్ శారద బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు ఉడుత శివా యాదవ్, అశోక్ కుమార్, మార్కండేయుడు, కృష్ణ గౌడ్, వావిళ్ళ కొండల్ యాదవ్, ఎగిరి శెట్టి శివ, ఉడుత బాలస్వామి, వావిళ్ళ యాదగిరి, ముంత మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## చౌడేశ్వరి దేవి రథోత్సవంలో వైయస్సార్ యువ నాయకులు వై, ధరణి ధర్ రెడ్డి



**పల్లె వెలుగు జనవరి 4**

పెద్దకడబూరు మండలం హనుమాపురం గ్రామంలో వెలసిన చౌడేశ్వరీ దేవి రథోత్సవం లో వైఎస్సార్సీపీ నేత వై.ధరణి ధర్ రెడ్డిఈ కార్యక్రమంలో రుద్ర గౌడు రామ్మోహన్ రెడ్డి మురళి రెడ్డి పెద్దయ్య వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

సోమవారం 05-01-2026


## రీ సర్వేకు భూమి పూజ

-ప్రజలు సహకరించాలని ఎమ్మార్వో.
-మండల కన్వీనర్ ఖాసిం వలి






**నందవరం పల్లె వెలుగు జనవరి 4**

నందవరం మండలం కనకవీడు మరియు పేట గ్రామాలలో రీ సర్వే కొరకు ఈరోజు 4.1. 26 మరియు తెలుగుదేశం పార్టీ మండల టిడిపి అధ్యక్షులు ఖాసిం వలి చిన్న కొత్తేలికి సత్యారెడ్డి ఆదిశేషు రెండు గ్రామాల నాయకులు రైతులు పాల్గొన్నారు. దాదాపు 8300 ఎకరాలు రీ సర్వే చేయడం జరుగుతుందని ఏమైనా భూ సమస్యలుంటే గ్రామ పెద్దలు రైతులు కూర్చుని పరిష్కరించుకోవాలి అక్కడ పరిష్కారం కానీ సమస్యలుంటే రిసర్వే డిడి మహేష్ కుమార్ కి ఎమ్మార్వో శ్రీనివాసులు దగ్గర వచ్చి సమస్యను పరిష్కరించుకొని ర్రీ సర్వేకు గ్రామ ప్రజలు అందరూ సహకరించాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఖాసీం వలి, ఎమ్మార్వో శ్రీనివాసులు, డిటి మహేష్ కుమార్, ఆర్ ఐ రవీందర్ రెడ్డి, వీఆర్వో రవి, సర్వేర్లు ,గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న, సామెల్ ,ఉదయ్ గౌడ్, ఆమోస్, పురుషోత్తం, హనుమంతు, మోజేష్, క్రిస్టఫర్, మాన్ దొడ్డి ఈరన్న, దావీదు దుబ్బన్న.

## ఘోస్ట్ సిమ్‌లు, డ్యూయల్ ఫోన్, ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లు ఢిల్లీ పేలుళ్ల కేసులో ఆసక్తికర అంశాలు వెల్లడి




**పల్లె వెలుగు జనవరి 4**

ఎర్రకోట పేలుడు కేసు దర్యాప్తులో కీలక పురోగతి. ఘోస్ట్ సిమ్ఃలు వాడి పాక్ హ్యాండ్లర్లతో మాట్లాడిన నిందితులు. గుర్తుపట్టకుండా ఉండేందుకు ఃడ్యూయల్ ఫోన్ః విధానం. ఉగ్రకుట్రతో వాట్సాప్, టెలిగ్రామ్ నిబంధనలు మార్చిన కేంద్రం. దిల్లీ ఎర్రకోట సమీపంలో గతేడాది జరిగిన కారు బాంబు పేలుడు కేసు దర్యాప్తులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కీలక విషయాలు వెలుగులోకి తెచ్చింది. ఈ కేసులో అరెస్టయిన ఃవైట్ కాలర్ః ఉగ్రవాదులు.. పాకిస్థాన్‌లోని తమ హ్యాండ్లర్లతో మాట్లాడేందుకు ఃఘోస్ట్ సిమ్ః కార్డులు, ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లను వాడినట్లు తేలింది. విచారణలో నిందితులైన వైద్యులు ఃడ్యూయల్ ఫోన్ః విధానాన్ని అనుసరించినట్లు ఎన్ఐఏ గుర్తించింది. ఒక ఫోన్‌ను తమ వ్యక్తిగత, వృత్తిపరమైన అవసరాలకు వాడుతూ, రెండో ఫోన్‌ను కేవలం ఉగ్ర కార్యకలాపాలకే పరిమితం చేశారు. ఈ ఃటెర్రర్ ఫోన్ఃలో వాట్సాప్, టెలిగ్రామ్ వంటి యాప్‌ల ద్వారా పాకిస్థాన్‌లోని ఃఉకాసాః, ఃఫైజాన్ః, ఃహాష్మీః అనే కోడ్ నేమ్స్ ఉన్న హ్యాండ్లర్లతో సంప్రదింపులు జరిపారు. నకిలీ లేదా ఇతరుల ఆధార్ వివరాలతో తీసుకున్న సిమ్‌లనే ఃఘోస్ట్ సిమ్ఃలుగా పిలుస్తున్నారు. ఈ సిమ్ కార్డు ఫోన్‌లో లేకపోయినా ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లు పనిచేసేలా ఈ టెక్నాలజీని వాడుకున్నారు. దీనివల్ల వీరిని ట్రేస్ చేయడం కష్టంగా మారింది. హ్యాండ్లర్ల నుంచి యూట్యూబ్ ద్వారా ఐఈడీల తయారీ నేర్చుకుని దేశంలో దాడులకు ప్లాన్ చేసినట్లు తేలింది. ఈ ఉగ్ర కుట్ర వెలుగులోకి రావడంతోనే కేంద్ర టెలికమ్యూనికేషన్ల విభాగం (డాట్) గతేడాది నవంబర్‌లో కీలక నిబంధనలు తీసుకొచ్చింది. వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్ వంటి యాప్‌లు ఇకపై ఫిజికల్ సిమ్ కార్డు డివైజ్‌లో ఉంటేనే పనిచేసేలా చట్టం చేసింది. ఒకవేళ సిమ్ తీసేస్తే లేదా ఫోన్ మార్చితే ఆటోమేటిక్‌గా లాగౌట్ అయ్యేలా నిబంధనలు అమలులోకి వచ్చాయి. గతేడాది నవంబర్ 10న జరిగిన ఈ పేలుడులో పలువురు ప్రాణాలు కోల్పోగా, ఎన్ఐఏ విచారణను మరింత ముమ్మరం చేసింది.

## దిగ్విజయంగా ఆదోని జిల్లా సాధన జేఏసి యువగళం స్థూపం వద్దకు పాదయాత్ర

**ఆదోని పల్లె వెలుగు జనవరి 4**

ఆదోని జిల్లా సాధన జేఏసి ఆదోని జిల్లా డిమాండ్ తో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు యాబయ్యవ రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ఆదోని జిల్లా హామీ ఇవ్వనందుకు ఆదోని సమీపంలో ఇస్వి గ్రామం వద్ద గల నారా లోకేష్ యువగళం పాదయాత్ర వెయ్యికిలోమీటర్ల స్మారక స్థూపం వద్దకు మూడు వందల మంది వివిధ సంఘాల నాయకులు ప్రజలు దీక్ష శిబిరం నుండి ఆరు కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసి యువగళం స్థూపానికి ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని జేఏసి నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసి నాయకులు రఘురామయ్య మాట్లాడుతూ మేము యాభై రోజులు దీక్షలు చేసినప్పటికినీ కూటమి ప్రభుత్వం ఇంతవరకు ఆదోని జిల్లా ప్రకటించకపోవటం బాధాకరం. అన్ని అర్హతలు గల ఆదోనిని వెంటనే జిల్లాగా ప్రకటించాలని జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. మీరు వెనుకబడిన ఆదోని ప్రాంతాన్ని ఆదోని జిల్లాగా ప్రకటించకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలు చవి చూడవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యకమంలో నాయకులు రఘురామయ్య, అశోకానంద రెడ్డి, నూర్ అహ్మద్, కృష్ణమూర్తి గౌడ్, లలిత, నరేంద్ర యాదవ్, అయ్యాళప్ప, కోదండ, దస్తగిరి నాయుడు విద్యార్థి నాయకులు తిరుమలేష్, ఉదయ్, రమేష్, బాలు, యస్ డి పి ఐ నాయకులు,ఆలూరు జేఏసి భూపేష్ తదితరులు,పత్తికొండ జేఏసి, ఎమ్మిగనూరు జేఏసి మరియు అగ్రి ఇన్పుట్స్



ఎంప్లాయిస్, బైక్ మెకానిక్స్,టైలర్స్, గంగపుత్ర సంఘం, సిపిఐ తదితర సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమమును విజయవంతం చేయటం జరిగింది.

## కంప చెట్లను తొలగించే కార్యక్రమం





**-భూమి పూజ మండల కన్వీనర్ కాసిం వలి.**

**నందవరం పల్లె వెలుగు జనవరి 4**

నందవరం మండలం కనకవీడు గ్రామంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో ఈరోజు ఎస్సీ కాలనీ యందు దాదాపు 130 మంది లబ్ధిదారులకు మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు బివి మోహన్ రెడ్డి శాశ్వత పట్టాలను ఇవ్వాలని ఉద్దేశ్యంతో ఆరోజు ల్యాండ్ అక్వేసేషన్ ద్వారా 4.50 ఎకరాలు సేకరించడం జరిగినది కానీ ఇప్పటివరకు లబ్ధిదారులకు చూపించ లేదు. ఎమ్మెల్యే బి వి సహకారంతో ఈరోజు ఆ నాలుగున్నర ఎకరాలలో పేరుకుపోయిన కంప చెట్లను తొలగించి లబ్ధిదారులకు పట్టాలను త్వరలో బీ వి చేతుల మీదుగా పంపిణీ చేయుటకు భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఖాసీం వలి చిన్న కోతుల సత్తా రెడ్డి ఆదిశేషు కనకవీడు గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న పేట అధ్యక్షులు సామేలు ఉదయ్ కుమార్ గౌడ్ దుబ్బన్న పురుషోత్తం ఆమోసు హనుమంతు మరియు



గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడా కిట్ల పంపిణీ




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 4**

ఎమ్మిగనూరు పట్టణంలోని బుట్టా ఫౌండేషన్ కార్యాలయంలో, ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కబడ్డీ మరియు వాలీబాల్ క్రీడా రెండు జట్లకు బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు క్రీడా కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది, క్రీడలకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో నిర్వహించబడగా, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు కిట్లను స్వయంగా అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఆమె వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ, యువతను సరైన దారిలో నడిపించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని, గ్రామీణ ప్రాంతాల నుంచే రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు వెలువడాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. బుట్టా ఫౌండేషన్ ద్వారా క్రీడలు మాత్రమే కాకుండా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవల రంగాల్లో కూడా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని, భవిష్యత్తులో యువత అభివృద్ధి లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్ష రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు కె ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి , మునిసిపల్ వైస్ చైర్మన్ ఢ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ , బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు నాయుడు ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి కోరిశెట్టి మధుబాబు ,ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి ,సొగనూరు ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి ,గుడికల్ అల్తాఫ్ పట్టణ కార్యదర్శి గురువ మాభాష ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బజారి మిట్ట సోమాపురం సర్పంచ్ నరసింహులు,గోనెగండ్ల మండల గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గంజహల్లి ముల్లా రఫీక్ , మాజీ కౌన్సిలర్ చేనేత మల్లి ,నాయకులు కడివేళ్ల మాజీ సర్పంచ్ కృష్ణ , కోటేకల్ పాపన్న బనవాసి ఫారం రాజ్ కుమార్ , పెద్ద మరివీడు రామకృష్ణ,సొగనూరు ఈడిగ ప్రతాప్ గౌడు కనకవీడు చంద్రశేఖర్ ,కడివేళ్ళ ఉరుకుందు గౌడ,5వ వార్డు ఇబ్రహీం , 8వ వార్డు నాయకులు యోహాను గారు, (ఎల్లప్ప) బండారి రవికుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాభిమానులు, క్రీడాకారులు, బుట్టా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

## ఃమన శంకర వరప్రసాద్ గారుః ట్రైలర్ విడుదల.. వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్!




తిరుపతిలో ఘనంగా ఃమన శంకర వరప్రసాద్ గారుః ట్రైలర్ విడుదల. వింటేజ్ లుక్, కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్న మెగాస్టార్ చిరంజీవి. ట్రైలర్‌లో ప్రత్యేక ఆకర్షణగా వెంకటేశ్ 9 నగరాల్లో భారీగా ప్రమోషన్స్ ప్లాన్ చేసిన చిత్రయూనిట్. సంక్రాంతి కానుకగా జనవరి 12న సినిమా రిలీజ్‌ద. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ఃమన శంకర వరప్రసాద్ గారుః థియేట్రికల్ ట్రైలర్‌ను తిరుపతిలో ఘనంగా విడుదల చేశారు. ఎస్వీ సినీప్లెక్స్‌లో జరిగిన ఈ వేడుకకు దర్శకుడు అనిల్ రావిపూడి, చిత్ర నిర్మాతలు హాజరయ్యారు. ట్రైలర్‌లో చిరంజీవి తనదైన శైలి కామెడీ టైమింగ్, స్టైలిష్ లుక్స్‌తో కనిపించడంతో వింటేజ్ మెగాస్టార్‌ను మళ్లీ చూస్తున్నామంటూ అభిమానులు సోషల్ మీడియాలో హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 2 నిమిషాల 40 సెకన్ల నిడివి ఉన్న ఈ ట్రైలర్‌లో చిరంజీవి, నయనతార మధ్య వచ్చే సన్నివేశాలు సరదాగా సాగాయి. అయితే, ట్రైలర్ చివర్లో విక్టరీ వెంకటేశ్ కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా హెలికాప్టర్ సీన్లో చిరంజీవి, వెంకటేశ్ మధ్య డైలాగులు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇద్దరు అగ్ర హీరోలను ఒకే ఫ్రేమ్‌లో చూడటం అభిమానులకు మంచి అనుభూతినిచ్చింది. మొత్తంగా ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.

## హీరోగా మారతారా అనే ప్రశ్నకు అనిల్ రావిపూడి ఆసక్తికర సమాధానం




అహీరోగా మారే ఆలోచన లేదన్న అనిల్ రావిపూడిట్రాప్‌లకు లొంగితే ఇప్పటికే ఉన్న కెరీర్‌కే ప్రమాదం ఏర్పడుతుందని వ్యాఖ్యతన పూర్తి దృష్టి దర్శకత్వంపైనే అని వెల్లడిఫిల్మ్ ఇండస్ట్రీలో హీరో కావాలనే ఆశతో ఇండస్ట్రీకి వచ్చి, కాలక్రమంలో దర్శకులుగా స్థిరపడిన వాళు ఉన్నారు. అలాగే దర్శకత్వ విభాగంలోకి అడుగుపెట్టి, తర్వాత హీరోలుగా మారి సక్సెస్ అందుకున్న ఉదాహరణలూ ఉన్నాయి. నాని, రాజ్ తరుణ్ లాంటి వారు అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేసి, హీరోలుగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.ఇదే సమయంలో, కొందరు సక్సెస్‌ఫుల్ దర్శకులు హీరోగా మారాలని ప్రయత్నించి ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి హీరోగా మారతారా? అన్న చర్చ ఇటీవల సోషల్ మీడియాలో బాగా వినిపిస్తోంది.స్టేజ్‌పై ఆయన మాట్లాడే తీరు, టైమింగ్, కామెడీ సెన్స్ చూసి "హీరో మెటీరియల్" అంటూ అభిమానులు కామెంట్లు చేయడం కొత్త కాదు. అయితే ఈ అంశంపై అనిల్ రావిపూడి ఇచ్చిన సమాధానం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. హీరోగా సినిమా చేయొచ్చుకదా అని ప్రశ్నించగా... ఆయన ఆసక్తికరంగా స్పందించారు.ఒక వ్యక్తి తన క్రాఫ్ట్‌లో టాప్‌లో ఉన్నప్పుడు, దారి మళ్లించే ప్రలోభాలు వస్తాయని చెప్పారు. అలాంటి ట్రాప్‌లకు లొంగితే ఇప్పటికే ఉన్న కెరీర్‌కే ప్రమాదం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. అందుకే తనకు హీరోగా మారాలనే ఆలోచన ఏమాత్రం లేదని, పూర్తిగా దర్శకత్వంపైనే దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

## మల్టీప్లెక్స్ బిజినెస్ లో అడుగుపెడుతున్న అల్లు అర్జున్-అదిరిపోయే టెక్నాలజీతో థియేటర్

ఃపుష్ప 2ఃతో పాన్ ఇండియా లెవెల్లో తార స్థాయికి చేరుకున్న బన్నీ
అల్లు సినిమాస్ పేరుతో గ్రాండ్ మల్టీప్లెక్స్ ప్రారంభించబోతున్న అల్లు అర్జున్
ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో నటిస్తున్న బన్నీ



పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ క్రేజ్ 'పుష్ప 2' తర్వాత కొత్త స్థాయికి చేరింది. ఈ సినిమా ఘనవిజయంతో అల్లు అర్జున్ దేశీయ సరిహద్దులను దాటి ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌ను కూడా లక్ష్యంగా పెట్టుకున్నాడు. మాస్ ఇమేజ్, స్టైల్, ఫ్యాన్ ఫాలోయింగ్ ఇలా అన్ని విభాగాల్లో దూసుకుపోతున్నాడు.దప్రస్తుతం అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నాడు. హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో రూపొందిస్తున్న ఈ సినిమాకు మేకర్స్ ఏకంగా రూ.800 కోట్ల బడ్జెట్ కేటాయించారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో దీపికా పదుకొనే, మృణాల్ ఠాకూర్ హీరోయిన్లుగా నటిస్తున్నట్లు తెలిసింది. ఇండస్ట్రీలో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా 2027లో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. కేవలం సినిమాలే కాక, అల్లు అర్జున్ ఇప్పుడు బిజినెస్ రంగంలోనూ అడుగుపెట్టాడు. 'అల్లు సినిమాస్ (ూశ్రీశ్రీబ జఱఅవఎaం)' పేరుతో హైదరాబాద్ కోకాపేటలో ఓ గ్రాండ్ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించబోతున్నాడు. ఇది దేశంలోనే అతిపెద్ద డాల్బీ సినిమా స్క్రీన్‌గా ఉండబోతోంది. మల్టీప్లెక్స్‌లో ఫ్యాన్స్‌కు అంతర్జాతీయ స్థాయి అనుభూతి అందించడానికి అన్ని ఆధునిక సాంకేతికతలను ఉపయోగిస్తున్నారు. 75 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్, అద్భుతమైన విజువల్స్ కోసం డాల్బీ విజన్ 3డీ ప్రొజెక్షన్, పవర్‌ఫుల్ సౌండ్ కోసం డాల్బీ అట్మాస్ సిస్టమ్, ఇలా ప్రతి అంశాన్ని టాప్ లెవల్‌లో డిజైన్ చేస్తున్నారు. ఈ థియేటర్ సంక్రాంతి పండుగకు ప్రారంభం కానుందని సమాచారం. గమనించదగ్గ విషయం ఏమిటంటే థియేటర్ ప్రమోషన్స్ కోసం స్వయంగా అల్లు అర్జున్ రంగంలోకి దిగనున్నాడు.

## జీవితంలో ఇంతకంటే నేను కోరుకునేది ఏమీ లేదు: నాగార్జున



2025వ్యక్తిగతంగానూ కెరీర్ పరంగానూ 2025 ఎంతో సంతృప్తినిచ్చిందని వెల్లడిగత 45 ఏళ్లుగా ఒక్కరోజు కూడా జిమ్ మిస్ కాలేదని వివరణవేళకు భోజనం చేయడమే తన ఆరోగ్య రహస్యమన్న నాగ్ 2025 సంవత్సరం తనకు వ్యక్తిగతంగా ఎంతో సంతోషాన్నిచ్చిందని టాలీవుడ్ మన్మథుడు, కింగ్ నాగార్జున ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఏడాదే తన చిన్న కుమారుడు అక్కినేని అఖిల్ వివాహం జరగడం, పెద్ద కుమారుడు నాగ చైతన్య-శోభిత దంపతులు తమ వైవాహిక జీవితంలో ఏడాది పూర్తి చేసుకోవడం తనకు ఎంతో తృప్తినిచ్చాయని తెలిపారు. జీవితంలో ఇంతకంటే తాను కోరుకునేది ఏమీ లేదన్నారు.ఇక ఆరు పదుల వయసు దాటినా తన గ్లామర్‌తో, ఫిట్‌నెస్‌తో నేటి యువ హీరోలకు నాగార్జున గట్టి పోటీ ఇస్తున్నారు. 66 ఏళ్ల వయసులోనూ ఆయన అంత ఫిట్‌గా ఉండటం వెనుక ఉన్న రహస్యాన్ని తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బయటపెట్టారు. ప్రధానంగా తన క్రమశిక్షణే తన ఆరోగ్యానికి కారణమని నాగార్జున స్పష్టం చేశారు.

## బ్రహ్మానందం గారి గురించి నేను చెప్పేదే నిజం:'జబర్దస్త్' ఫణి!




'జబర్దస్త్'తో పేరు తెచ్చుకున్న ఫణి సినిమాలలో తగ్గిన అవకాశాలు సీనియర్స్ మనసులు గొప్పవని వ్యాఖ్య తన భార్య కోసమైనా తాను సక్సెస్ కావాలనే ఆకాంక్ష సినిమా అనేది చాలా మందికి వినోదం. కానీ చిత్రపరిశ్రమలో ఉన్నవారికి సినిమానే జీవితం. ఇక్కడ అందరూ సక్సెస్ కోసమే వెయిట్ చేస్తుంటారు .. సక్సెస్ కొట్టడడం కోసమే పరిగెడుతూ ఉంటారు. అయితే అనుకోకుండానే ఆ రేసులో వెనుకబడినవారు బాధపడుతూ ఉంటారు. మళ్లీ శక్తినంతా కూడదీసుకుని పరిగెత్తడానికి తమవంతు ప్రయత్నం చేస్తూ ఉంటారు. అలాంటి పరిస్థితులలోనే 'జబర్దస్త్' ఫణి కనిపిస్తాడు. తాజాగా 'ఐ డ్రీమ్' టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫణి మాట్లాడుతూ, "నా భార్య అనారోగ్యం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. నా తరువాత ఇండస్ట్రీకి వచ్చినవారు సక్సెస్ అవుతుంటే, అలాంటి మంచి రోజులు నాకు ఎప్పుడు వస్తాయా అన్నట్టుగా నా వైపు చూస్తుంది. నా టాలెంట్ కి తగిన సక్సెస్ రాలేదనే బాధ ఆమె ముఖంలో నాకు కనిపిస్తూనే ఉంటుంది. నేను ఎదగడం చూడాలనే తన కోరిక తీరడం కోసమైనా నేను సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను" అని అన్నాడు. "సీనియర్ కమెడియన్స్ గా ఉన్న వాళ్లంతా కూడా మా అందరితో చాలా సరదాగా ఉంటారు. సెట్లో అడుగుపెట్టగానే ఎంతో ఆత్మీయంగా పలకరిస్తారు. బ్రహ్మానందం గారి గురించి తెలియనివారు బయట చాలా మాట్లాడతారు. కానీ ఎవరు ఎలాంటి సాయం అడిగినా వెంటనే చేసే స్వభావం ఆయనది. ఎవరైనా కష్టం చెప్పుకోగానే వెంటనే 'చెక్' రాసి ఇవ్వడం నేను ప్రత్యక్షంగా చాలా సార్లు చూశాను. ఆయన ఎప్పుడూ కూడా తాను చేసిన సాయం గురించి చెప్పుకోరు అంతే" అని చెప్పాడు.

## ఇది ఏఐ కాదు... ప్రభాస్ తో ఫొటో పంచుకున్న నిధి




విడుదలకు ఒకరోజు ముందే జనవరి 8న పెయిడ్ ప్రీమియర్లు. ఆసక్తికర ఫొటో పంచుకున్న నిధి.పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న కొత్త చిత్రం ఃది రాజాసాబ్ః సంక్రాంతి కానుకగా విడుదలకు సిద్ధమవుతోంది. హారర్ కామెడీ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రాజాసాబ్ చిత్రం విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో హీరోయిన్ నిధి అగర్వాల్ తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర ఫొటో పంచుకుంది. అందులో ఆమె ప్రభాస్ తో కలిసి చిరునవ్వులు చిందిస్తోంది. cఇది ఏఐ ఫొటో కాదుc అంటూ అమ్మడు క్యాప్షన్ కూడా ఇచ్చింది. ఈ పిక్ ను ప్రభాస్ ఫ్యాన్స్ విశేషంగా లైక్ చేస్తున్నారు. ఈ సినిమా విషయానికొస్తే... ఈ చిత్రం మరో ఐదు రోజుల్లో ప్రేక్షకుల ముందుకువస్తోంది. ఓవర్సీస్‌లో, ముఖ్యంగా నార్త్ అమెరికా మార్కెట్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా ఈ చిత్రం 450,000 డాలర్లు (సుమారు రూ. 3.75 కోట్లు) మార్కును దాటినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఈ సినిమా విడుదలకు ఒకరోజు ముందే, అంటే జనవరి 8న భారత్, నార్త్ అమెరికాలో పెయిడ్ ప్రీమియర్ షోలను ప్రదర్శించనున్నారు. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడటానికి తన పూర్వీకుల ఆస్తిని అమ్మాలనుకున్న కథానాయకుడికి అక్కడ ఎదురైన అనుభవాలే ఈ సినిమా కథాంశం. ఈ చిత్రంలో ప్రభాస్‌కు తాత ఆత్మ రూపంలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
సోమవారం 05-01-2026

(క్రీడావిభాగం)

# కేకేఆర్ నుంచి ముస్తాఫిజుర్ ఔట్.. ఆ డబ్బులు రిఫండ్ అవుతాయా?



-వీబంగ్లాదేశ్ పేసర్ ముస్తఫిజూర్ రెహ్మాన్‌ను విడుదల చేయాలంటూ బీసీసీఐ అకస్మాత్తుగా ఆదేశాలు జారీ చేయడంతో కేకేఆర్ పరిస్థితి గందరగోళంగా మారింది. మరి ఆ డబ్బులు కేకేఆర్ పర్సులోకి జమ అవుతాయా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఖూా 2026: కేకేఆర్ నుంచి ముస్తాఫిజుర్ ఔట్.. ఆ డబ్బులు రిఫండ్ అవుతాయా? ఖూా 2026ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందే కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) అనుకోని సమస్యలో పడింది. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజర్ రెహ్మాన్‌ను విడుదల చేయాలంటూ బీసీసీఐ అకస్మాత్తుగా ఆదేశాలు జారీ చేయడంతో కేకేఆర్ పరిస్థితి గందరగోళంగా మారింది. చెన్నై సూపర్‌కింగ్స్‌తో పోటీ పడి మరీ రూ. 9.20 కోట్ల భారీ ధరకు ముస్తాఫిజర్‌ను దక్కించుకున్న కేకేఆర్.. అతడు ఒక్క బంతి కూడా వేయకముందే జట్టును వీడాల్సిన పరిస్థితి వచ్చింది.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిసాధారణంగా ఐపీఎల్ వేలం నిబంధనల ప్రకారం, ఒకసారి ఆటగాడిని కొనుగోలు చేసిన తర్వాత ఆ మొత్తం ఫ్రాంచైజీ పర్స్ నుంచి లాక్ అవుతుంది. కానీ ముస్తాఫిజర్ కేసు భిన్నం. ఇక్కడ ఆటగాడు స్వయంగా తప్పుకోలేదు, గాయపడలేదు. బీసీసీఐ బయటి దౌత్య, భద్రతా పరిణామాల కారణంగా అతడిని విడుదల చేయాలని ఆదేశించింది.

# శ్రేయస్, సిరాజ్‌కు పిలుపు

-షమీ, గైక్వాడ్‌లకు నిరాశ..

-న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు జట్టును ప్రకటించిన బిసిసిఐ



ముంబయి: భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) సెలెక్షన్ కమిటీ న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు జట్టును ప్రకటించింది. బిసిసిఐ శనివారం ప్రకటించిన మూడు వన్డేల సిరీస్‌లో ఆడే 15మంది ఆటగాళ్ల బృందానికి శుభ్‌మన్ గిల్ సారథ్యం వహించనున్నాడు. రిషబ్ పంత్ స్టాండ్‌బై వికెట్ కీపర్‌గా ఎంపికకాగా.. శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్ సాధిస్తే.. జట్టుతో కలవనున్నాడు. దీంతో చాలాకాలం తర్వాత శ్రేయస్ అయ్యర్, మహ్మద్ సిరాజ్‌లకు వన్డేల్లో చోటు దక్కింది. సెలెక్షన్ కమిటీ ప్రకటించిన 15మంది ఆటగాళ్ల జట్టులో వీరిద్దరూ చోటు దక్కించుకోగా.. స్టార్ పేసర్ మహ్మద్ షమీకి మరోసారి నిరాశ తప్పలేదు. శ్రేయస్ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ అందుకోవాల్సి ఉండగా.. దీనికి ముందు అతడు విజరు హజారే వన్డే టోర్నమెంట్‌లో బరిలోకి దిగనున్నాడు.

## సిడ్నీ టెస్ట్‌కు ఆసీస్ జట్టు ఇదే!



యాషెస్ సిరీస్ ఐదో, చివరి టెస్ట్‌కు జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా(సిఎ) గురువారం ప్రకటించింది. బాక్సింగ్ డే టెస్ట్‌లో అనూహ్యంగా ఓటమిపాలైన ఆసీస్ జట్టు.. కనీసం చివరి మ్యాచ్‌లోనూ గెలిచి 4-1తో సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తోంది. అలాగే కొత్త ఏడాది విజయంతో ప్రారంభించాలని ఆస్ట్రేలియా జట్టు భావిస్తోంది. దీంతో నెట్స్‌లో ఆసీస్ ఆటగాళ్లు చెమటోడ్చారు. డిసెంబర్ 4నుంచి ఐదోటెస్ట్ ప్రారంభం కానుండగా.. మూడ్రోజుల ముందే ఆసీస్ ఆటగాళ్ల నెట్స్‌లో ప్రాక్టీస్ షురూ చేయడానికి కారణం ఇదే. ఇక ఆసీస్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా ఈ టెస్ట్ తర్వాత ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతాడని సమాచారం. మెల్ బోర్న్ మైదానంలో ఇంగ్లండ్ జట్టు 14ఏళ్ల తర్వాత తొలిసారి విజయం సాధించి ఆసీస్‌కు గట్టి ఝలక్ ఇచ్చిన విషయం తెలిసిందే.

జట్టు: స్మిత్(కెప్టెన్), హెడ్, వెబ్‌స్టర్, లబూషేన్, క్యారీ(వికెట్ కీపర్), డగెట్, గ్రీన్, ఇంగ్లిస్, ఖవాజా, మర్ఫీ, నెసెర్, రిచర్డ్సన్, స్టార్క్, బోలండ్.

## భారత వేదికల్లో మ్యాచ్‌లు ఆడం

-బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డు ప్రకటన



ఢాకా: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) నుంచి బంగ్లా పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను బిసిసిఐ తప్పించడాన్ని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బిసిబి) సీరియస్‌గా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే టి20 ప్రపంచకప్ కోసం జట్టును ప్రకటించిన బంగ్లా క్రికెట్ బోర్డు(బిసిబి) మరో కీలక ప్రకటన చేసింది. వరల్డ్‌కప్ ఆడేందుకు తమ జట్టును భారత్‌కు పంపమని ఐసిసికి ఈ-మెయిల్ చేసింది. ఆదివారం సమావేశమైన బంగ్లా బోర్డు మెగా టోర్నీకి లిటన్ దాస్ సారథిగా 15 మందితో కూడిన స్క్వాడ్‌ను ఎంపిక చేసిన తర్వాత.. భద్రతా కారణాలతో భారత్‌కు తమ జట్టును పంపమని బోర్డు వెల్లడించింది. 'భద్రతా కారణాల రీత్యా మా జట్టును ప్రపంచకప్ కోసం భారత్‌కు పంపించడం సాధ్యం కాదు. బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. బిసిసిఐ నిర్ణయానికి కౌంటర్‌గా మేము ఈ తీర్మానం చేశాం. మా జట్టు మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించండి' అని బంగ్లా క్రికెట్ బోర్డు ఆదివారం ఐసిసి పంపిన ఈ-మెయిల్‌లో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 7న ఈడెన్ గార్డెన్స్ మైదానంలో బంగ్లాదేశ్, వెస్టిండీస్ తలపడాల్సి ఉంది.

జట్టు :లిటన్ దాస్(కెప్టెన్), సైఫ్ హొసేన్(వైస్ కెప్టెన్), తంజిద్ హసన్, పర్వేజ్ హొసేన్, తౌహిద్ మృదరు, షమీమ్ హొసేన్, కాజీ నురుల్, మహేది హసన్, రిషద్ హొసేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, తంజిమ్ హసన్, తస్కిన్ అహ్మద్, షైఫుద్దీన్, షోరిఫుల్ ఇస్లాం.

# సచిన్, రోహిత్ కాదు..నా ఫేవరెట్ అతడే: అండర్సన్



ఇంగ్లాండ్ లెజెండరీ బౌలర్ జేమ్స్ అండర్సన్ దాదాపు రెండు దశాబ్దాల కెరీర్‌లో సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రావిడ్, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలకు బౌలింగ్ చేశారు. అయితే విరాట్ కోహ్లీతో సాగించిన పోరాటం అత్యంత చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. తాజాగా ఓ ప్రముఖ స్పోర్ట్స్ ఛానల్ తో మాట్లాడిన సందర్భంగా.. భారత్ నుంచి కోహ్లీ తన ఫేవరెట్ ప్లేయర్ అని అండర్సన్ వెల్లడించారు. ఇంగ్లాండ్ లెజెండ్ జేమ్స్ అండర్సన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. క్రికెట్ ప్రపంచంలో సుదీర్ఘ కాలం పాటు బౌలర్ గా కొనసాగి 704 టెస్టు వికెట్లు పడగొట్టాడు. తరచూ ఆయన ఏదో ఒక అంశంతో సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటారు. తాజాగా ఓ ప్రముఖ స్పోర్ట్స్ ఛానల్ తో మాట్లాడిన సందర్భంగా.. అండర్సన్ వివిధ దేశాల నుంచి తన ఫేవరెట్ ప్లేయర్లు ఎవరు అనేది వెల్లడించారు. ఈ క్రమంలో భారత్ నుంచి సచిన్ టెండూల్కర్, రోహిత్ శర్మ వంటి ఉద్దండులను పక్కనపెట్టి తన ఫేవరెట్తాజాగా ఓ ప్రముఖ స్పోర్ట్స్ ఛానల్ తో మాట్లాడిన సందర్భంగా.. భారత్ నుంచి కోహ్లీ తన ఫేవరెట్ ప్లేయర్ అని అండర్సన్ వెల్లడించారు. ఇంగ్లాండ్ లెజెండ్ జేమ్స్ అండర్సన్ క్రికెటర్‌ను ఎంచుకున్నారు. అనేక తరాల భారతీయ బ్యాటర్లను ఎదుర్కొన్న జేమ్స్ అండర్సన్.. అందరికంటే ఎక్కువగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తనను ఆకట్టుకున్నాడని వెల్లడించాడు.

# ఇంకా భారత్‌కు అందని ఆసియా కప్.. నఖ్వీ షాకింగ్ కామెంట్స్..



ఆసియా కప్ 2025ఫైనల్ లో పాకిస్థాన్ ను ఓడించి భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ విజయం సాధించి దాదాపు నాలుగు నెలలు గడిచినా టీమిండియాకు మాత్రం విన్నింగ్ ట్రోఫీ అందలేదు. తాజాగా ట్రోఫీపై ఏసీసీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ షాకింగ్ కామెంట్స్ చేశాడు. 2025 సెప్టెంబర్ 28న ఆసియా కప్ (2025) ఫైనల్ లో పాకిస్థాన్ ను ఓడించి భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ విజయం సాధించి దాదాపు నాలుగు నెలలు గడిచినా టీమిండియాకు మాత్రం విన్నింగ్ ట్రోఫీ అందలేదు. సాధారణంగా టోర్నమెంట్ గెలిచిన వెంటనే విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. కానీ పీసీబీ అధ్యక్షుడు, ఏసీసీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఇప్పటివరకు ఆ ట్రోఫీని భారత్‌కు ఇవ్వలేదు. అయితే, ఈ విజయం సాధించి దాదాపు నాలుగు నెలలు గడిచినా టీమిండియాకు మాత్రం విన్నింగ్ ట్రోఫీ అందలేదు.అయితే తాజాగా ఆసియా కప్ 2025 ట్రోఫీపై నఖ్వీ కీలక కామెంట్స్ చేశారు.

# న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్.. భారత జట్టు ఇదే!




2026 టీ20 ప్రపంచ కప్ 2026కి ముందు టీమిండియా న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. శనివారం బీసీసీఐ న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు సంబంధించి టీమిండియా జట్టును ప్రకటించింది. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్.. టీ20 ప్రపంచ కప్ 2026కి ముందు టీమిండియా న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. జనవరి 11 నుంచి స్వదేశంలోనే ఈ సిరీస్ ప్రారంభం కానుంది. టీ20 ప్రపంచ కప్‌నకు సంబంధించి ఇప్పటికే బీసీసీఐ జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే వన్డే సిరీస్‌కు మాత్రం కాస్త సమయం వేచి ఉండాల్సి వచ్చింది. ఎట్టకేలకు శనివారం బీసీసీఐ న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు సంబంధించి టీమిండియా జట్టును ప్రకటించింది.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిఅయ్యర్ లైన్ క్లియర్..భారత వన్డే వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు)లో ఇంటెన్సివ్ రిహాబ్ బ్లాక్‌ను శ్రేయస్ పూర్తిచేసుకున్నాడు. గతేడాది అక్టోబర్ ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో క్యాచ్ అందుకునే క్రమంలో శ్రేయస్‌కు తీవ్రమైన గాయమైంది. దీంతో తర్వాత జరిగిన మ్యాచ్‌లకు అయ్యర్ దూరమయ్యాడు. డిసెంబర్ 25న లో చేరిన శ్రేయస్.. స్ట్రెంత్ అండ్ కండీషనింగ్‌లో పురోగతి సాధించాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో నాలుగు సెషన్లపాటు కఠినమైన సాధన పూర్తి చేశాడు. మ్యాచ్ సిమ్యులేషన్ సెషన్స్‌లోనూ పాల్గొన్నాడు. దీంతో జట్టులో చోటు దక్కించుకున్నాడు.షమీకి మాత్రం మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవల దేశవాళీల్లో ఆకట్టుకున్న షమీకి చోటు దక్కుతుందని అంతా భావించారు. కానీ సెలక్టర్లు అతడిని ఎంపిక చేయలేదు.భారత తుది జట్టు ఇదే..శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, జడేజా, సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com